

ANDHRAJYOTHY
ఆంధ్రజ్యోతి
అన్నమయ్య
జిల్లా వార్తలు
5
ఆదివారం 14 ఏప్రిల్ 2024

శ్రీరాముడు నడయాడిన నేల..

ఆంధ్ర భద్రాద్రిగా వాసికెక్కిన ఒంటిమిట్ట కోదండరాముని బ్రహ్మోత్సవాలు ఈ నెల 16 నుంచి 26వ తేదీ వరకు అంగరంగ వైభవంగా నిర్వహించనున్నారు. ఈ మేరకు తిరుమల తిరుపతి దేవస్థానం శరవేగంగా ఏర్పాట్లు చేస్తోంది. ఆలయ ప్రాంగణాన్ని, చుట్టుపక్కల ప్రాంతాలను, ఈ నెల 22వ తేదీ రాత్రి జరిగే కల్యాణోత్సవ ప్రాంగణాన్ని సర్వాంగసుందరంగా తీర్చిదిద్దుతున్నారు. వందలాది మంది టీటీడీ కార్మికులు, వివిధ విభాగాల నైపుణ్య సిబ్బంది ఈ ఏర్పాట్లలో లీనమయ్యారు. ఎంతో ప్రాశస్త్యం కలిగిన ఈ ఆలయ చరిత్రపై బ్రహ్మోత్సవాల వేళ ప్రత్యేక కథనం..



● శిల్పకళా లోగిలి.. ఏకశిలా నగిరి ● ఒంటిమిట్ట.. ఆధ్యాత్మిక పుట్ట ● 16 నుంచి 26వ తేదీ వరకు ఒంటిమిట్ట కోదండరాముని బ్రహ్మోత్సవాలు ● 17న ధ్వజారోహణం.. 21న రాత్రి గరుడ సేవ.. 22న రాత్రి కల్యాణం






రాజంపేట, ఏప్రిల్ 13: అపురూప ప్రాచీన శిల్పకళకు కాణాచి గా ఆంధ్రాకు అపూర్వ ఆభరణంగా భక్తి సుగంధాలను పంచే సౌధంగా ఒంటిమిట్ట కోదండరామాలయం విరాజిల్లుతోంది. పురాణ ప్రాశస్త్యం, చారిత్రక నేపథ్యం కలిగిన ఈ రామాల యం కడప-చెన్నై ప్రధాన రహదారిలో కడప నుంచి 25 కి.మీ దూరంలో, రాజంపేట నుంచి 30 కి.మీ దూరంలోని ఒంటి మిట్టలో ఉంది. ఒకే రాతి గుట్టపై మూడు గోపురాలతో 32 అద్భుత శిల్పమయ స్తంభాలతో రంగమండపం, కల్యాణమం డపం ఈ ఆలయం సొంతం. సీతారామలక్ష్మణులు ఒకే శిలపై ఉన్నందున ఒంటిమిట్ట ఏకశిలా నగరంగా పేరుగాంచింది. దేశంలో హనుమ లేని రామాలయం లేదంటే అతియోశక్తి కాదు. అందుకు భిన్నంగా హనుమంతుడు లేకుండా నిర్మించిన ఏకైక ఆలయం ఒంటిమిట్ట కోదండరామాలయం.

చరిత్ర పుటల్లో..

మట్లి పాలకుల్లో ఒకరైన సదాశివరాయుల కాలం నాటి శిలా శాసనాలను బట్టి చూస్తే ఒంటిమిట్ట కోదండరామాలయాన్ని 1350వ సంవత్సరంలో ఉదయగిరిని పాలించిన కంపరాయు లు నిర్మించినట్లు తెలుస్తోంది. 1356లో ఉదయగిరి సింహాస నాన్ని అధిష్టించిన కంప సోదరుడైన బుక్కరాయులు ఒంటి మిట్ట కోదండరామాలయాన్ని నిర్మించాడు. మట్లిరాజుల్లో ఒక్కడైన అనంతరాజు గుడిని విస్తరించాడు. తూర్పుగాలి గోపు రం, మహామండపం, మహాప్రాకారం, రథం నిర్మించా రు. అలాగే ఉత్తర, దక్షిణ గోపుర నిర్మాణాలు మొదలు పెట్ట గా అనంతరాజు కుమారుడైన తిరువెంగళనాథ రాజు, మను మడు కుమార అనంతరాజు పూర్తి చేశారు. ఒంటిమిట్ట కోదండ రామాలయంలో రెండు శాసనాలు ఉన్నాయి. మొదటి శాసనం క్రీ.శ.1555లో, రెండవ శాసనం క్రీ.శ. 1558లో వేయించా రు. వీటి ప్రకారం విజయనగర పాలకు డు వీరసదాశివరాయల సామంతుడు గుత్తి తిరుమలయ్య దేవమహరాజు పులప త్తూరు గ్రామాన్ని ఆలయానికి దానంగా ఇచ్చాడు. కోదండరా మాలయ ప్రాకార నిర్మాణా లకు, రథం, బ్రహ్మోత్సవాల నిర్వ హణకు తిరుమల రాజ య్య, నాగరాజయ్య దేవమహరాజులు ఒంటిమిట్టను, ఈ గ్రామానికి చెందిన పల్లెలను, పొలాలను దానంగా ఇచ్చారు.

ఇతిహాస చరిత్ర

పితృవాక్య పరిపాలకుడైన శ్రీరామచంద్రుడు అరణ్యవాసం చేస్తూ ఒంటిమిట్టకు వచ్చినట్లు ఇతిహాసం చెబుతోంది. ఇక్కడ మునులు తపస్సు చేసుకుంటూ ఉండేవారు. వీరికి రాక్షసుల బెడద ఎక్కువగా ఉండటంతో యజ్ఞయాగాదులు నిర్వహించ లేకపోయారు. మహాముని కోరికపై రామలక్ష్మణు లు రాక్షస సంహారం చేసినట్లు చెబుతారు. అనంతరం ము నుల యజ్ఞయాగాదులకు ఇబ్బందులు కలగకుండా ఉండేం దుకు ఒకేశిలలో నిర్మితమైన సీతారామలక్ష్మణ విగ్రహాలను మునులకు ప్రదానం చేశారట. ఆనాటి దండకారణ్యంలో




భాగంగా శ్రీరాముడు అంబులపొది, పిడిబాకు, కోదండం చేతపట్టి రావడంతో కోదండరాముడు అనే నామం వచ్చింది.

స్థానిక కథనం

త్రేతాయుగంలో ఒంటిమిట్ట ప్రాంతానికి వచ్చిన జాంబవం తుడు ఒకనాటి రాత్రి విశ్రమించగా స్వప్నంలో సీతారామ లక్ష్మణులు దర్శనమిచ్చారట. జాంబవంతుడు ఉదయమే లేచి పరిసరాలను వెతకగా ఒక గుబురు పొదల్లో ఈ మూర్తుల విగ్రహాలు కనిపించాయి. దాంతో జాంబవంతుడు ఆనందభ రితుడై సీతారామలక్ష్మణ విగ్రహాలను ప్రతిష్ఠించాడు.

ఇమాంబేగ్ పిలుపు.. రామయ్య పలుకు..

స్థానికంగా మరో కథనం ప్రాచుర్యంలో ఉంది. క్రీ.శ.1640 ప్రాంతంలో కడపను పాలించిన అబ్దుల్ నబీఖాన్ ప్రతినిధి ఇమాంబేగ్ ఒంటిమిట్ట కోదండరాముని మహిమను పరీక్షిం చేందుకు వచ్చాడట. గుడిలోపలికి వెళ్లి ఓ రామ..! ఒంటిమి ట్ట రఘురామ..! అని మూడుమార్లు పిలువగా గుడిలోంచి ఓ ఓ ఓ.. అనే సమాధానం వినపడింది. అంతట ఇమాంబేగ్ ఆనందంతో మోకరిల్లి రాముని భక్తునిగా మారాడు. శ్రీరాముని కైంకర్యం కోసం ఒక బావిని కూడా తవ్వించాడు. ఆల యం వద్ద ఆ బావిని నేటికీ చూడవచ్చు. అందువల్లే ప్రతి శుక్రవారం ఒంటిమిట్ట మం డలం మంటపంపల్లె దర్గాకు వెళ్లే ముస్లింలు తిరిగి వస్తూ కోదండరామున్ని దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించి వెళతారు.

ఒంటిమిట్ట పేరు ఎలా వచ్చిందంటే..

ఒంటడు-మిట్టడు అనే ఇద్దరు అన్నదమ్ములు ఈ ప్రాంతంలో వేటమీద జీవనం సాగించే వారు. ఒకసారి కంపరాయలు, ఆయన పరివారం ఈ ప్రాంతానికి వచ్చినప్పుడు వీరు శ్రీరాముడు సృష్టించిన బుగ్గనీటితో దప్పిక తీరుస్తారు. అంతట ఈ కంపరాయలు ఈ అన్నదమ్ముల కోరికపై జాంబవంతుడు ప్రతిష్ఠించిన ఏకశిలా దేవతామూర్తులకు గర్భాలయం నిర్మిస్తారు. తరువాత వీరి పేరుపై ఒంటిమిట్ట గ్రామాన్ని, చెరువును కట్టిస్తారు.

అపురూప శిల్పసంపద

ఒంటిమిట్ట కోదండరామాలయంలోని అపురూప శిల్పసంపద పర్యాటకులను మైమరిపిస్తోంది. రంగమండపంలోని 32 శిలా స్తంభాల్లో మూడు ముఖాలు కలిగిన అపురూప శిల్పాలు రామాయణ, భాగవతాల్లోని ఘట్టాలను ప్రతిబింబించేవి ఆకట్టుకుంటున్నాయి.

బ్రహ్మోత్సవాల వివరాలు



16 నుంచి 26వ తేదీ వరకు ఒంటిమిట్ట కోదండరాముని బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్నట్లు టీటీడీ ఈవో ధర్మారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. 16న బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ జరగనుంది. 17న ధ్వజారోహణం, రాత్రి శేషవాహనంపై స్వామి దర్శనమిస్తారు. 18న వేణుగానా లంకారం, రాత్రి హం సవాహన సేవ జరగనుంది. 19న వటపత్రసాయి అలంకారం, రాత్రి సింహ వాహనంపై ఊరేగింపు ఉంటాయి. 20న నవనీత కృష్ణా లంకారం, రాత్రి హనుమంత వాహన సేవ.. 21న మోహినీ అలంకారం, రాత్రి గరుడ సేవ జరగనున్నాయి. 22న శివధనుర్బాలంకారం, రాత్రి సీతా రాముల కల్యాణోత్సవం జరుగుతాయి. 23న రథోత్సవం, 24న కాళీయమర్ధనా లంకారం, రాత్రి హంసవాహన సేవ, 25న చక్రస్నానం, 26న పుష్పయాగంతో ఉత్సవాలు ముగుస్తాయి.

ఎందరో సాహితీ ఉద్దండులు

ఒంమిట్టి కోదండరాముని సేవలో ఎందరో సాహితీ ఉద్ధండు లు తరించారు. బమ్మెర పోతనామాత్యుడు, తిప్పయ్య, అయ్యలరాజు రామభద్రుడు, తిప్పకవి, మాల ఓబన్న, ఆంధ్రా వాల్మీకి వావిలకొలను సుబ్బారావు, నల్లకాల్వ అయ్యప్ప, ఉప్పుగొండూరు వెంకటకవి, తాళ్ళపాక అన్నమాచార్య, పోతులూరు వీరబ్రహ్మేంద్రస్వామి వంటి కవులు, భక్తులు, మహనీయులు ఎందరో రామయ్య సేవలో తరించినవారే.

వైభవంగా పసుపు దంచే కార్యక్రమం



రామాలయంలో పసుపుదంచే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న దృశ్యం

ఒంటిమిట్ట, ఏప్రిల్ 13: కోదండరాముని బ్రహ్మోత్సవాలలో భాగంగా శాస్త్రీయంగా పసుపు దంచే కార్యక్రమాన్ని శనివారం రామాలయంలో వైభవంగా నిర్వహించా రు. ముందుంగా ఉత్సవ మూర్తులను ప్రత్యేకంగా అలంకరించి రామాలయ ప్రాంగణంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. రోకలి, రోలుకు ప్రత్యేక పూజలు చేసి పసుపు కొమ్ములను దంచే కార్యక్రమాన్ని చేపట్టారు. పసుపు విజయసంకేతానికి చిహ్నం అని.. స్వామి వారి బ్రహ్మోత్సవాలు, కల్యా ణోత్సవం శుభప్రదంగా జరగాలనే ఉద్దేశ్యంతో పసుపుదంచే కార్యక్రమాన్ని చేపట్టడం జరు గుతుంది. అందులో భాగంగా ఉత్సవమూర్తులకు అర్చకులు పసుపుతో అభిషేకం నిర్వహిం చారు. కల్యాణోత్సవం రోజు శ్రీరామచంద్రునికి సీతమ్మ తల్లికి పసుపుతో అంలకరించి అమ్మ వారికి పూజలు నిర్వహించడం ఆనవాయితీగా కొనసాగుతోందన్నారు. కార్యక్రమంలో టీటీడీ అర్చకులు పవన్‌కుమార్, శ్రావణ్‌కుమార్, అధికారులు, డిప్యూటీ ఈవో ప్రశాంతి, టీటీడీ అధికారులు పాల్గొన్నారు.

దాసుడి సేవలో పరవశించిన పట్టాభిరాముడు



● కన్నుల పండువగా ఊంజల్‌సేవ ● నయనానందకరం నగరోత్సవం

వాల్మీకిపురం, ఏప్రిల్ 13: వాల్మీకిపురం పట్టాభిరాముడి బ్రహ్మోత్సవాలలో భాగంగా శనివారం టీటీడీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఉదయం సుప్రభాతసేవ, ఆలయంలో మూలవర్లకు అభిషేకం, అర్చన, తోమాలసేవలతో పూజలు జరిగాయి. భోగోత్సవమూర్తులైన సీతారామలక్ష్మణులు విశేష అలంకరణలతో ముస్తాబు కాగా.. ముత్యపు పందిరి వాహనంలో పుర వీధులగుండా నగరోత్సవం నిర్వహించారు. అనంతరం ఆలయ మండపంలో స్నపనతిరుమంజనం వేడుకగా సాగింది. సాయంత్రం ఆలయంలో విశేష భక్తజనం నడుమ ఊంజల్‌సేవ కన్నుల పండువగా నిర్వహించారు. చివరగా రాత్రికి విశేషాలంకృతుడైన సీతా లక్ష్మణ సమేత పట్టాభిరాముడిని హనుమంత వాహనంపై పురవీధులలో ఊరేగించారు. ఈసందర్భంగా వాహన సేవలో మహిళల చలిపిండి దీపారాధనలు, టీటీడీ సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. కార్యక్రమాలలో టీటీడీ డిప్యూటీ ఈవో వరలక్ష్మి, ఏఈవో గోపినాథ్, సూప రింటెండెంట్ వెంకటస్వామి, ఆగమ సలహాదారులు శ్రీనివాసాచార్యులు, ఆలయ అధికారులు కృష్ణమూర్తి, నాగరాజు, అర్చకులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు. కాగా, బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆదివారం ఉదయం కల్పవృక్ష వాహనం, స్నపనతిరుమంజనం, సాయంత్రం ఊంజల్‌సేవ, రాత్రికి సింహ వాహనంపై పట్టాభిరాముడి నగరోత్సవం కార్యక్రమాలు జరగనున్నాయి.

మళ్లీ వైసీపీ వస్తే విధ్వంసమే

● దోపిడీకి సిద్ధంగా పెద్దిరెడ్డి కుటుంబం ● నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి ధ్వజం

కలికిరి, ఏప్రిల్ 13: రాష్ట్రంలో మళ్లీ వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వస్తే మిగిలేది విధ్వంస మేనని, ప్రజ ల ఆస్తులు, ప్రాణాలకు ఎలాంటి హామీ వుండదని రాజంపేట పార్లమెంటు ఎన్డీయే అభ్యర్థి నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఇక పెద్దిరెడ్డి కుటుంబం పీలేరు నియోజకవర్గాన్ని కబంధ హస్తాలతో కబ్జా చేసేందుకు సిద్ధంగా వుం దని హెచ్చరించారు. పీలేరు నియోజకవర్గం లోని ఆరు మండలాలకు చెందిన టీడీపీ, జనసేన, బీజేపీ శ్రేణులతో శనివారం కలికిరి ఏహెచ్‌సీ కల్యాణ మండపంలో ఆత్మీయ సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా కిరణ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ అభివృద్ధి చేయడమన్నది పెద్దిరెడ్డి కుటుంబానికి ఏ కోశానా ఆసక్తి వుండదని, కేవలం తనకు కాంట్రా క్టులుంటే అక్కడ అభివృద్ధి పేరుతో దోపిడీకి, ప్రభు త్వ నిధుల లూటీకి సిద్ధపడతారని విమర్శించారు. పీలేరు పరిధిలోని పింఛానది ఆనకట్ట కొట్టుకుపోతే దాన్ని కేవలం ఇసుక దోపిడీ కోసం పునర్నించకుం డా వదిలే శారన్నారు. దీంతో వర్షాలకు పింఛా నది నిండిపోయి ఆ నీటి ఉధృతి కారణంగా అన్నమయ్య ప్రాజెక్టు కొట్టుకుపోయి యాభై మంది ప్రాణాలు కోల్పోయారన్నారు. వందలాది కుటుంబాలు నిరాశ్ర యులయినా నాలుగేళ్లుగా వారిని గాలికి వదిలేశార ని ఆవేదన వ్యక్తం చేశారు. కానీ పుంగనూరు, తంబ ళ్లపల్లె నియోజకవర్గాల్లో నేతిగుంటపల్లె, ఆవులపల్లె, ముదివేడు వద్ద మూడు ప్రాజెక్టులను రూ.2145 కోట్లతో అక్రమంగా నిర్మించి ప్రభుత్వ ధనాన్ని లూ టీ చేశారని ఆరోపించారు. పదేళ్లుగా ఎంపీగా వున్న మిథున్ రెడ్డి ఒక్కటంటే ఒక్క అభివృద్ధి కార్యక్రమా న్ని అమలు చేశారా అని నిలదీశారు. 1989 నుంచి పెద్దిరెడ్డి, తాను ఒకేసారి ఎమ్మెల్యేలుగా గెలుపొంద తూ వచ్చామని.. ఆయనవన్నీ కంట్రాక్టరు, వ్యాపార రాజకీయాలని, తాను అమలు చేసింది పూర్తిగా ప్రజలకు అవసరమైన అభివృద్ధి కార్యక్రమాలని చెప్పారు. వైసీపీ ప్రభుత్వం సాగిస్తున్న అరాచక, అప్రజాస్వామిక పరిపాలనను చూస్తూ నిర్లిప్తంగా వుండలేకనే రాజకీయాల్లోకి పునఃప్రవేసిస్తున్నట్లు వెల్లడించారు. తన సోదరుడు కిశోర్‌కుమార్ రెడ్డితో పాటు తన గెలుపు కోసం మూడు పార్టీల శ్రేణులు కృషి చేయాలని కోరారు. పీలేరు ఎమ్మెల్యే అభ్యర్థి నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి, జనసేన, బీజేపీ నాయకులు బెజవాడ దినేష్, పులి నరేంద్ర రెడ్డి, పొత్తూరు శ్రీకాంత్, టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి మద్దిపట్ల సూర్యప్రకాష్, సమాచార హక్కు చట్టం మాజీ కమిషనరు ఇంతియాజ్ అహ్మద్‌లు, రెడ్డిబాషా కూడా ప్రసంగించారు. పార్టీ నాయకులు అమరనాథరెడ్డి, నిఖిలేష్ రెడ్డి, ప్రతాప్‌కుమార్ రెడ్డి, రఘురామిరెడ్డి, బీజేపీ జాతీయ కౌన్సిల్ సభ్యుడు చంద్రశేఖర్ రెడ్డి, దగ్గుబాటి వెంకటేశ్వరరావు, రవిప్రకాష్, శ్రీకాంత్ రెడ్డి, జగదీష్, మల్లికార్జున రెడ్డి, నిజాముద్దీన్, గీతాంజలి, ప్రభాకర్‌నాయుడు తదితరులు పాల్గొన్నారు.



పీలేరు ఆత్మీయ సమావేశంలో మాట్లాడుతున్న కిరణ్‌కుమార్‌రెడ్డి

మన్నూరులో సుగవాసికి బ్రహ్మరథం

● పలువురు వైసీపీ నేతలు టీడీపీలోకి..

రాజంపేట టౌన్, ఏప్రిల్ 13: రాజంపేట పట్టణం మన్నూరులో శనివారం సాయంత్రం టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి సుగవాసి బాలసుబ్రమణ్యంకు ఆ ప్రాంతీయులు బ్రహ్మరథం పట్టారు. పెద్దఎత్తున స్వాగతం పలుకుతూ భారీ గజమాలతో ఆయనను సత్కరించి మేళ తాళాలు, బాణాసంచా పేలుస్తూ ఆయనను స్వాగతించారు. పెద్దఎత్తున సైకిల్ గుర్తుకే మన ఓటు... సుగవాసి బాలసుబ్రమణ్యం నాయకత్వం వర్ధిల్లాలి.. చంద్రబాబు జిందాబాద్ అని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా మన్నూరులో నూతనంగా నిర్మించిన వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఆలయ కమిటీ సభ్యులు, మన్నూరు నాయకుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింట ప్రచారం నిర్వహించారు. సైకిల్ గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా వైసీపీ నుంచి పలువురు నాయకులు టీడీపీలో చేరారు. మన్నూరు ప్రాంతానికి చెందిన వైసీపీ నాయకులు నారదాసు మధు, అనుమల గుండం రాజా, సురేష్‌రెడ్డి, శివకృష్ణ, తోట సుబ్బరాయుడు తదితరులు సుగవాసి బాల సుబ్రమణ్యం ఆధ్వర్యంలో టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు.



మన్నూరులో ప్రచారం నిర్వహిస్తున్న టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి సుగవాసి బాలసుబ్రమణ్యం

బట్టబయలైన వర్గపోరు

● ఆకేపాటి సమక్షంలో ఇరువర్గాల మాటల యుద్ధం

● ప్రచారం నుంచి వెళ్లిపోయిన నేతలు



పెదినేనికాలువ పర్యటనలో ఎమ్మెల్యే అభ్యర్థి ఆకేపాటి అమర్‌నాథరెడ్డి

సుండుపల్లె, ఏప్రిల్13: వైసీపీ నేతల మధ్య వర్గపోరు రాజంపేట వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆకేపాటి అమర్‌నాథరెడ్డి సమక్షంలో బట్టబయలైంది. రెండో రోజు పర్యటనలో భాగంగా పెద్దినేనికాలువ గ్రామ పంచాయతీకి వెళ్లిన ఆయనకు చేదు అనుభవం ఎదురైంది. కొద్ది రోజులుగా రెండు వర్గాలు పార్టీలో ఉన్నట్లు, అంతా ఒక్కటైనట్లు ప్రచారంలో పాల్గొన్నారు. అయితే చత్రం సమీపంలోని మామిడి కాయల నుంచి వద్ద మాటల యుద్ధం జరిగినట్లు సమాచారం. మరో గ్రామానికి వెళ్లి పర్యటన చేయాలని ఒక వర్గం నేతలు ఎమ్మెల్యే అభ్యర్థిని ప్రోత్సహించగా, ఇదే గ్రామంలో షెడ్యూల్ ప్రకారం పర్యటించాలని స్థానికులు, మరో వర్గం నేతలు డిమాండ్ చేస్తూ ఆకేపాటి ఎదుట వాగ్వాదానికి దిగారు. అయితే వాళ్ల చెప్పిందే చేసుకోండి మాకెందుకు ఆ పార్టీ అని ఓ వర్గం నేతలు ఎన్నికల ప్రచారం నుంచి వెళ్లిపోయినట్లు వైసీపీ నేతలే చర్చించుకున్నారు. ఇరువర్గాల మధ్య దాడి జరిగేలా మాటల యుద్ధం సాగినట్లు ప్రచారానికి వెళ్లిన కార్యకర్తలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొట్టుకునేందుకే ప్రచారానికి వచ్చారా అనే అనుమానం పలువురిలో తలెత్తింది. పెద్దినేనికాలువ గ్రామ పంచాయతీ నేతలు చెప్పిన విధంగానే ప్రచారం చేయాలని, లేదంటే అంగీకరించేది లేదని ఆ గ్రామ పంచాయతీ నేతలు, కార్యకర్తలు తెగేసి చెప్పడంతో ఎమ్మెల్యే అభ్యర్థి అక్కడే ప్రచారం నిర్వహించాల్సి వచ్చింది. ప్రచారంలో ప్రజల నుంచి స్పందన లేదు. మరోవైపు వర్గపోరు తీవ్రస్థాయిలో ఉండడంతో ప్రచారం నామమాత్రంగా సాగిందని మండలంలో చర్చనీయాంశమైంది.

అనుమానం పెనుభూతమై.....

భార్యను హతమార్చిన భర్త



ఆదిలక్షుమ్మ మృతదేహం

పెద్దముడియం, ఏప్రిల్ 13: భార్యపై చిగురించిన అనుమానం పెరిగి పెనుభూతమై పుట్టింట్లో నిద్రిస్తున్న భార్య ఆదిలక్ష్మి(28)ని భర్తే క్రూరంగా హతమార్చడం మండలంలో సంచలనమైంది. పెద్దముడియం మండలం కలవటాల గ్రామంలో శనివారం తెల్లవారుజామున చోటు చేసుకున్న ఉదంతంపై పోలీసులు అందించిన మేరకు వివరాల్లోకెళితే...

మైలవరం మండలం కల్లుట్ల గ్రామస్తుడు సహదేవుడికి పెద్దముడియం మండలం కలవటాల వాసి ఆదిలక్ష్మితో 15 ఏళ్ల కిందట వివాహమైంది. అయితే భార్యాభర్తల మధ్య ఇటీవల తరచూ గొడవ జరుగుతోంది. భర్త సహదేవుడుతో రెండు నెలల కిందట గొడవ పడిన ఆదిలక్ష్మి పుట్టినిల్లు కలవటాలకు వచ్చి ఇక్కడే ఉంటోంది. ఈ నేపథ్యంలో భార్యపై పగ పెంచుకున్న సహదేవుడు శనివారం తెల్లవారుజామున తల్లి ఇంటి వద్ద నిద్రిస్తున్న ఆదిలక్ష్మిపై కత్తితో దాడి చేశాడు. నిద్రలో దాడి జరగడంతో ఆదిలక్ష్మి ప్రతిఘటించే పరిస్థితి లేదు. గొంతుపై విచక్షణారహితంగా కత్తితో కోసి కడతేర్చాడు. పక్కనే ఉన్న ఆదిలక్ష్మి తల్లి వెంకటమ్మ తేరుకునేలోపే ఈ ఘటన జరిగిపోయింది. ఆమె గట్టిగా అరవడంతో స్థానికులు అక్కడికి చేరుకున్నారు. భార్యను అంతమొందించిన సహదేవుడు నేరుగా తలమంచిపట్నం పోలీసుస్టేషన్‌కు వెళ్లి లొంగిపోయినట్లు సమాచారం. మృతురాలు ఆదిలక్ష్మి తల్లి వెంకటమ్మ ఫిర్యాదు మేరకు పెద్దముడియం పోలీసులు కేసు నమోదు చేశారు.

రైల్వేకోడూరులో ఆరు పూరిళ్లు దగ్ధం



కాలిపోయిన పూరిల్లు

రైల్వేకోడూరు, ఏప్రిల్13: గాంధీనగర్ చందన్ సినిమాస్ సమీపంలో శనివారం విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో ఆరు పూరిళ్లు దగ్ధమయ్యాయి. రైల్వేకోడూరు అగ్నిమాపక కేంద్రం అధికారి కె.విజయ్‌కుమార్ కథనం మేరకు పట్టణంలోని గాంధీనగర్‌లో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కావడంతో చిన్న ఓబులేసు, రమాదేవి, మల్లయ్య, మంజు, మద్దిలేటి ఎల్లప్ప, మారెమ్మ పూరిళ్లు కాలిపోయాయి. ఇళ్లల్లో ఉన్న వంట సామగ్రి తదితరవి పూర్తిగా ఖాళీ బూడిదయ్యాయి. దీంతో 1,90,000 నష్టం వాటిల్లినట్లు తెలిపారు. సమాచారం రాగానే హుటాహుటిన సంఘటనా స్థలానికి వెళ్లి పక్క ఇళ్లకు మంటలు వ్యాపించకుండా చర్యలు తీసుకున్నామని తెలిపారు. సమాచారం తెలుసుకున్న వీఆర్వో భారతి సంఘటన స్థలానికి వెళ్లి వివరాలను తెలుసుకుని రెవెన్యూ శాఖ అధికారులకు వివరించారు. అగ్ని బాధితులకు బియ్యం, రూపాయలు ఐదువేలను వారివారి అకౌంట్‌లో జమచేస్తారన్నారు. ఇళ్లు కాలిపోయిన అగ్నిబాధితులకు బియ్యం, రూపాయలు ఐదువేలును వారి వారి అకౌంట్‌లో జమచేస్తారన్నారు. ఇల్లు కాలిపోయిన అగ్ని బాధితులు ఇతర ప్రాంతాల నుంచి రైల్వేకోడూరుకు వలస వచ్చారని, సుమారు ఆరేళ్లగా ఇక్కడ నివాసం ఉంటున్నారని ఆమె తెలిపారు. పూర్తి నివేదికను ప్రభుత్వానికి రెవెన్యూ శాఖ అధికారులు పంపుతారని వివరించారు. అగ్ని బాధితులకు ఇంటి స్థలాలు, పక్కా గృహాలు నిర్మించాలని టీడీపీ నేతలు మౌలా, పోతురాజు నవీన్, నార్జాల హేమరాజు డిమాండ్ చేశారు. అగ్ని బాధితులను పరామర్శించారు.

పవర్ లిఫ్టింగ్‌లో నాగరాజుకు బంగారు పతకం

ఇంటర్‌నేషనల్ స్థాయిలో సత్తాచాటిన తెలుగోడు



లక్కిరెడ్డిపల్లె ఏప్రిల్13: మూరుమూల గ్రామీణ యువకుడు కొర్లకుంట నాగరాజు పవర్‌లిఫ్టింగ్‌లో 74 కిలోల విభాగంలో 430 కిలోలు ఎత్తి అంతర్జాతీయ స్థాయిలో బంగారు పతకం సాధించి తెలుగోడి సత్తా చాటాడు. దప్పేపల్లె పంచాయతీ మేడిమాకులగుంత గ్రామస్తుడు కొర్లకుంట నాగరాజు నిరుపేద కుటుంబంలో జన్మించి డిగ్రీ వరకు చదివారు. కుటుంబ పోషణ నిమిత్తం తిరుపతిలో ఓ హోటల్‌లో పనిచేస్తూ పవర్‌లిఫ్టింగ్‌పై మక్కువ పెంచుకున్నారు. ఇది గమనించిన తిరుపతిలోని రాక్ జిమ్ అధినేతలు మొట్ట మొదటిగా రాష్ట్ర స్థాయిలో నంద్యాల, ఆదోనిలో జరిగిన పవర్‌లిఫ్టింగ్ 74 కిలోల విభాగంలో పాల్గొని 380 కిలోల బరువును ఎత్తి గోల్డ్‌మెడల్ సాధించారు. తరువాత 2023 డిశంబర్‌లో నేషనల్ స్థాయిలో హిమాచల్‌ప్రదేశ్, ధర్మశాలలో జరిగిన పవర్ లిఫ్టింగ్‌లో పాల్గొని 380 కిలోల బరువు ఎత్తి బంగారు పతకం సాధించారు. అయితే (ఎస్‌బీకేఎఫ్) భారతీయ సంయుక్త ఖేల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏప్రిల్ 1 నుంచి 5వ తేదీ వరకు నేపాల్ పోహరాలో జరిగిన అంతర్జాతీయ స్థాయి పోటీలో పవర్‌లిఫ్టింగ్‌లో పాల్గొని 380 కిలోల బరువును ఎత్తి భారత్‌స్పోర్ట్స్ మినిస్టర్ పంకజ్‌గౌళ, శివతి నుంచి బంగారు పతకం అందుకున్నారు. అండర్ 11 నుంచి మాస్టర్ 4కేటగిరి వరకు అనేక విభాగాల్లో పాల్గొన్నట్లు నాగరాజు తెలిపారు.

శాశ్వత నిత్యాన్నదాన పథకానికి విరాళం



దాతలకు స్వామివారి చిత్రపటం అందిస్తున్న ఏసీ ముకుందరెడ్డి

చక్రాయపేట, ఏప్రిల్ 13: గండి క్షేత్రం శాశ్వత నిత్యాన్నదాన పథకానికి రూ.1,00,500 విరాళం అందించినట్లు ఆలయ అసిస్టెంట్ కమిషనర్ అలవలపాటి ముకుందరెడ్డి, చైర్మన్ కావలి కృష్ణతేజ తెలిపారు. శనివారం గండి కార్యాలయంలో పుల్లంపేట మండలం రామసముద్రం వాసులు పోలి గంగయ్య, ధర్మపత్ని కనకమ్మ కుటుంబ సభ్యులు ఈ విరాళం అందించారన్నారు. వారికి స్వామివారి ప్రత్యేక దర్శనం చేయించి తీర్థ ప్రసాదాలు, స్వామివారి చిత్రపటం, శేషవస్త్రం అందించారు.

కాదేదీ కూల్చివేతకు అనర్హం

● వైసీపీ నేతల ఆగడాలకు అడ్డేదీ ?

హైవేపై కల్వర్టు రక్షణ గోడ కూల్చివేత ● వెంచరు ముఖద్వారానికి అడ్డని....

ప్రొద్దుటూరు ఏప్రిల్ 13: కాదేదీ కూల్చివేతకు అనర్హమని వైసీపీ ప్రభుత్వం కొత్త అంకానికి తెర తీసింది. వైసీపీ ప్రభుత్వం అంటే కూల్చివేత.. కూల్చవేత అంటేనే వైసీపీ ప్రభుత్వానికే చెల్లు అనే రీతిలో పాలన చేశారు. పాలకులే ఇలా ఉంటే బడా, చోటా నేతలు, అభిమానులు, కార్యకర్తలు తీరు ఎలా ఉంటుందనేది ప్రశ్నార్థకమే. ప్రస్తుతం ప్రొద్దుటూరులో వైపీపీ నేతల ఆగడాలకు అడ్డేలేకుండా పోతోంది. ఇటీవల ఎక్కడెక్కడి చుక్కలు, లిటిగెంట్ భూములు కొనుగోలు చేసి వెంచర్లు వేయడం వాటికి ఎలాంటి అనుమతులు తీసుకోకుండా అక్రమంగా లేఅవుట్‌లు వేసి కోట్ల రూపాయలతో క్రయ విక్రయాలు జరుపుతున్నారు. దీనికి తోడు హైవేల మీద వున్న భూముల్లో వెంచర్లు వేసి అందులోకి నేరుగా రాకపోకలకు జరిగేందుకు వీలుగా అడ్డంగా వుండే హైవేపై వున్న కల్వర్టుల రక్షణ గోడలను రాత్రికి రాత్రి ఎక్స్‌కవేటర్లతో తొలగించి వారి వెంచర్లకు మార్గాన్ని వేసుకుంటున్నారు. వివరాల్లోకెళితే.. ప్రొద్దుటూరు మండలం కొత్తపల్లె పంచాయితీ లింగాపురం వద్ద ఎస్ఆర్ఐటీ ఇంజనీరింగ్ కాలేజి ఎదురుగా వైసీపీ ముఖ్యనేత వెంచరు వేశారు. ఆ వెంచరు ముఖ ద్వారానికి (ఆర్చికి) అడ్డంగా వుందని ప్రభుత్వ ప్రాపర్టీ అయిన ప్రొద్దుటూరు - మైదుకూరు హైవేపై వున్న కల్వర్టు రక్షణ గోడను శుక్రవారం రాత్రి పది గంటలకు రాత్రిరాత్రికి ఎలాంటి అనుమతులు లేకుండా ఎక్స్‌కవేటర్లతో కూల్చివేశారు. దాదాపు 20 అడుగులకు పైన వున్న రక్షణ గోడను కూల్చి మట్టి తోలకాలతో చదును చేశారు. కేవలం తన వెంచరు ముఖద్వారానికి ఎదురుగా కల్వర్టు గోడ అడ్డంగా వుందని వారు ఏకంగా కూల్చేస్తుంటే హైవే అధికారులు చర్యలు తీసుకోకుండా మీనమేషాలు లెక్కపెడుతున్నారు. కొద్ది నెలల కిందట ఇదే హైవే పక్కన వున్న ఇరిగేషన్ డిపార్టుమెంట్‌కు చెందిన లస్కర్స్ క్వార్టర్సును రాత్రికి రాత్రి వైసీపీ నేతలు తమ వెంచరుకు అడ్డుగా వుందని కూల్చివేశారు. అప్పుడు ఇరిగేషన్ డీఈ ఏఈలు కూల్చిన ఎక్స్‌కవేటర్ ఆపరేటర్‌పై కేసులు పెట్టి చేతులు దులుపుకొన్నారు. ఆ వెంచరు యజమాని అయిన వైసీపీ నేతపై మాత్రం కేసు నమోదు చేయలేదు. శుక్రవారం రాత్రి కూడా వైసీపీకి చెందిన ముఖ్యనేత వెంచరు యజమాని ఈ కల్వర్టు కూల్చివేత ఘటనలో స్వయంగా దగ్గరవుండి చేపట్టినట్లు సమాచారం. ఇప్పటికైనా సంబంధిత హైవే ఆధారిటీ అధికారులు కల్వర్టు కూల్చివేత విషయంలో వైసీపీనేతపై పోలీసులకు ఫిర్యాదు చేసి చర్యలు తీసుకుంటారా లేదా వేచిచూడాలి.

వివరణ :- ఈవిషయమై హైవే ఆధారిటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ విజయభ్కార్ రెడ్డిని వివరణ కోరగా కల్వర్టు కరూల్చివేత ఘనటపై డీఈ నారాయణ నాయక్ ద్వారా ప్రొద్దుటూరు రూరల్ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.



కల్వర్టు రక్షణ గోడను తొలగించి మట్టితో చదును చేసిన దృశ్యం - వెంచర్‌కు అడ్డమని దాదాపు 20 అడుగుల గోడను తొలగించిన దృశ్యం

రోబోటిక్ కీళ్ల మార్పిడితో త్వరగా రికవరీ

● సీమ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి : సీఈఓ డాక్టర్ జయభారతి



విలేకరులతో మాట్లాడుతున్న డాక్టర్ జహంగీర్ బాష, డాక్టర్ జయభారతి

కడప (మారుతీనగర్), ఏప్రిల్ 13: రోబోటిక్ కీళ్ల మార్పిడితో తక్కువ కోత, వంద శాతం ఖచ్చితత్వంతో శస్త్ర చికిత్స జరుగుతుందని, త్వరగా కోలుకుంటారని ప్రముఖ కీళ్ల మార్పిడి, కీ హోల్ సర్జన్ డాక్టర్ ఎస్.జహంగీర్‌బాషా వెల్లడించారు. శనివారం కడప నగరంలోని ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా ఉన్న జేబీ హాస్పిటల్‌లో ప్రముఖ కీళ్ల మార్పిడి, కీ హోల్ సర్జన్ డాక్టర్ ఎస్.జహంగీర్‌బాషా మీడియా సమావేశంలో మాట్లాడుతూ హాస్పిటల్‌లో రోబోటిక్ కీళ్ల మార్పిడి చికిత్స విజయవంతంగా కొనసాగుతున్నాయి. రాయలసీమలోనే ప్రముఖ కీళ్ల మార్పిడి శస్త్ర చికిత్సల కేంద్రంగా జేబీ హాస్పిటల్ పేరుగాంచింది. రాయలసీమలోనే మొట్టమొదటిసారి కీళ్ళ మార్పిడిలో ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన 40 ఏళ్ల పైబడి అపార అనుభవం కలిగిన వెలీస్ జాన్సన్ అండ్ జాన్సన్ కంపెనీ వారి రోబో కీళ్ల మార్పిడి సర్జరీ లు తమ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు చెప్పారు. రోబోటిక్ అసిస్టెడ్ పద్ధతిలో కీళ్ల మార్పిడి చేయించుకోవడం ద్వారా అతి తక్కువ కోత, అతి తక్కువ రక్తస్రావం ఉంటుందన్నారు. 100 శాతం ఖచ్చితత్వం ఉంటుందని, ఇన్ఫెక్షన్ శాతం అతి తక్కువగా ఉంటుందన్నారు. సర్జరీ అనంతరం త్వరగా కోలుకుంటారని వివరించారు. జేబీ హాస్పిటల్లో రోబోటిక్ సర్జరీలు చేయించుకున్న వారు నేలపై కింద కూర్చుంటున్నారని, పద్మాసనం కూడా వేస్తున్నారని తెలిపారు. ఈ విధమైన కీళ్ల మార్పిడి సాంకేతిక భారతదేశంలోనే అతి తక్కువ సెంటర్లలో చేస్తున్నారని అందులో ఒకటి జేబీ హాస్పిటల్ అని చెప్పారు. అనంతరం జేబీ హాస్పిటల్ సీఈఓ డాక్టర్ ఎ. జయభారతి మాట్లాడుతూ తమ హాస్పిటల్‌లో అతి క్లిష్టమైన 16 రోబోటిక్ సర్జరీలను డాక్టర్ జహంగీర్ బాషా బృందం విజయవంతంగా నిర్వహించారని తెలిపారు. రోబోటిక్ అసిస్టెడ్ పద్ధతిలో సర్జరీలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ రోబోటిక్ ద్వారా స్టేట్ ఆఫ్ ఆర్ట్ టెక్నిక్, ఫాస్ట్‌ట్రాక్ టెక్నిక్ ఉపయోగించారని చెప్పారు. జేబీ హాస్పిటల్లో అనుభవజ్ఞులైన వైద్యులు డాక్టర్ ఉబేదుల్లా, ఫిజియోథెరపిస్ట్ డాక్టర్ వెంకటేశ్వర్లు నిరంతర పర్యవేక్షణ చేయడంతో పేషెంట్ త్వరగా సాధారణ స్థితికి వస్తున్నారని చెప్పారు. మెట్రో నగరాల్లో అతి ఎక్కువ ధరకు మాత్రమే చేసే ఈ సర్జరీలు ఇప్పుడు జేబీ హాస్పిటల్లో సగం ధరకే చేస్తున్నట్లు చెప్పారు. రాయలసీమ ప్రాంతీయులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. అనంతరం సర్జరీ చేయించుకున్న చెంద్రాయుడు మాట్లాడుతూ ఆపరేషన్ చేయించుకున్నాక కింద కూడా కూర్చుంటున్నానని డాక్టర్ జహంగీర్ బాషాకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ ఉబేదుల్లా, డాక్టర్ వెంకటేశ్వర్లు, ఓటీ ఇన్‌చార్జ్ ప్రసాద్‌బాబు, జేబీ హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వైఎస్ వివేకాకు నివాళులర్పించిన వైఎస్ షర్మిల



పులివెందులలో వైఎస్ వివేకాకు నివాళులర్పిస్తున్న వైఎస్ షర్మిల, వైఎస్ సునీత

పులివెందుల రూరల్, ఏప్రిల్ 13: ఏపీసీసీ అధ్యక్షురాలు, కడప ఎంపీ కాంగ్రెస్ అభ్యర్థి వైఎస్ షర్మిల శనివారం చిన్నాన్న, మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డికి నివాళులర్పించారు. శనివారం ఉదయం పులివెందుల డిగ్రీ కళాశాల రోడ్డులోని వైఎస్ వివేకా సమాధి వద్దకు చేరుకున్నారు. వైఎస్ షర్మిల, వివేకా కుమార్తె డాక్టర్ వైఎస్ సునీత, అల్లుడు రాజశేఖర్‌రెడ్డి, బావమరిది శివప్రకాష్‌రెడ్డి వివేకా సమాధిపై పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటిస్తూ మౌనం పాటించారు. నివాళులు అనంతరం బయటకు వచ్చిన వైఎస్ షర్మిలను అభిమానులు చుట్టుముట్టారు. అందరినీ అప్యాయంగా పలకరిస్తుండగా పలువురు ఆమెను ఆశీర్వదించారు. యువతీ, యువకులు, మహిళలు సెల్ఫీలు తీసుకుంటూ షేక్‌హ్యాండ్ ఇస్తూ అభిమానాన్ని చాటుకున్నారు. కార్యక్రమంలో పులివెందుల కాంగ్రెస్ నేత శ్రీనివాసులరెడ్డి తదితరులు ఉన్నారు.

గుండెపోటుతో ఉపాధ్యాయురాలి మృతి



ప్రొద్దుటూరు టౌన్, ఏప్రిల్ 13: వైవీఎస్ మున్సిపల్ గర్ల్స్ హైస్కూలు పాఠశాల ఇంగ్లీషు ఉపాధ్యాయురాలు ఎం.క్రిష్ణతులసి శుక్రవారం రాత్రి 11.30 గంటలకు గుండెపోటుతో మృతిచెందారు. ఆమె భర్త కరోనా సమయంలో మృతిచెందాడు. ఆమెకు ఇద్దరు కుమార్తెలు ఉండగా మొదటి కుమార్తె బీటెక్ ద్వితీయ సంవత్సరం చదువుతోంది. రెండో కుమార్తె మానసిక వికలాంగురాలు. పదేళ్లగా వైవీఎస్ మున్సిపల్ హైస్కూలులో ఉపాధ్యాయురాలిగా పనిచేస్తున్న ఆమె మృతికి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కాశీప్రసాద్‌రెడ్డి, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు సంతాపం వ్యక్తం చేశారు. ఆదివారం అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

వెల్లకిలా వేసిన ‘వెలిగల్లు’

వేసవిలో పంటలు సాగు ● కోత సమయంలో రైతుకు నీటి ఇబ్బందులు

కుడి కాల్వకు నీళ్లు వదలాలని రైతన్నల ఆందోళన



నీళ్లులేక ఎండిపోతున్న వేరుశనగ, వరి పంట

లక్కిరెడ్డిపల్లె మార్చి13: ఈ ఏడాది సకాలంలో వర్షాలు కురవక కరవు తాండవించింది ఖరీఫ్‌లోనే సక్రమంగా వర్షాలు కురవకపోవడంతో ఖరీఫ్‌లో పంట సాగు తగ్గింది ఈ తరుణంలో చాలా మంది రైతులు అప్పటికే బోర్ల కింద వరినార్లు సాగుచేశారు. వెలిగల్లు ప్రాజెక్టు కుడికాల్వ అందించిన నీటితో ఖరీఫ్ పంట సరైన దిగుబడి రాకపోవడంతో కనీసం రబీలోనైనా అంతోఇంతో పంటలు సాగుచేసుకుంటే ఖరీఫ్‌లో చేసిన అప్పు తీర్చుకుందామని వెలిగల్లు ప్రాజెక్టు నీటిని నమ్ముకుని చెరువుల్లో నీరుందని రబీలో రామాపురం మండలంలో 900 హెక్టార్లు, లక్కిరెడ్డిపల్లె మండలంలో 800 హెక్టార్లలో చెరువుల కింద వరి, వేరుశనగ పంట, టమోట, పొద్దుతిరుగుడు, ఇతర కూరగాయల పంటలను సాగుచేశారు. రబీకి ప్రాజెక్టు నుంచి కూడా నీళ్లు వదులుతారని నమ్మకంతో అధికంగా పంటలు సాగు చేశారు. తీరా నీరులేక వెన్ను దశలో వరి, వేరుశనగ పంటలు ఎండిపోయే పరిస్థితికి చేరుకున్నాయి. దీంతో రైతులు దిక్కుతోచక పంటలను వదులుకోలేక నానా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చెరువుల్లో అరకొరగా ఉన్న నీటికోసం మోటార్లు, ఆయిలింజన్లతో నీటిని తోడి పంటలను తడుపుతున్నారు. మరి కొందరు రైతులు పంటలను వదులుకోలేక ట్యాంకర్ల ద్వారా నీటిని కొనుగోలు చేసి పంటలను కాపాడుకుంటున్నారు. చెరువుల కింద ఉన్న బోర్లల్లోకి నీరు వచ్చినా ఫిబ్రవరి నుంచే ఎండలు మండుతుండడంతో బోర్లల్లో ఉన్ననీరు కూడా ఇంకిపోయాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కుర్నూతల, పందిళ్లపల్లె, మూలపల్లె, దేవళంపల్లెల్లో వెలిగల్లు నీటిని నమ్ముకుని దాదాపు 200 ఎకరాల్లో వరిని సాగుచేశారు. కుర్నూతల పంచాయతీలోని అతిపెద్ద చెరువైన జీనగవాయిల చెరువుకు అప్పట్లో వెలిగల్లు నీటిని నింపడంతో ఎగువవడ్డె పల్లె, దిగువవడ్డెపల్లె రైతులు ఎక్కువగా వరి సాగుచేశారు. పందిళ్లపల్లె నుంచి కస్తూరి రాజుగాపల్లె వరకు రైతులు వెలిగల్లు ప్రాజెక్టు నీటిని నమ్ముకుని మళ్లీ రబీకి కూడా నీటిని వదులుతారనే ఆశతో పంటలు సాగుచేశామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నీరులేకపోడంతో వరి పంటను పొలంలోనే వదిలేశామని రైతులు సురేంద్ర, లక్ష్మీదేవమ్మ, సుధాకర్ చిన్నప్ప వాపోయారు. పంటలు ఎండిపోవడమే కాకుండా అరకొర పశుసంపదను సైతం అమ్ముకునే దీనస్థితికి చేరుకున్నామని నాగిరెడ్డి, వేమారెడ్డి, వెంటేశులు ఆవేదన చెందారు. రబీలో సాగుచేసిన పంటలను రక్షించుకోవాలంటే అధికారులు స్పందించి వెలిగల్లు ప్రాజెక్టు నీరు కుడికాల్వ ద్వారా పది రోజులు వదిలితే పంటలను రక్షించుకుంటామని రైతులు అధికారులను కోరుతున్నారు.

ప్రాజెక్టులో నీళ్లు తగ్గాయి

వెలిగల్లు ప్రాజెక్టులో నీళ్లు తగ్గాయి ప్రాజెక్టు కెపాసిటీ 4.64 క్యూసెక్‌ల నీరు నిల్వ ఉన్నప్పుడు ప్రాజెక్టుకు కుడి ఎడమ కాల్వలకు వదిలాము. ఈ ఏడాది వర్షాలు కురవక పోవడంతో ఆగస్టులో రామాపురం, లక్కిరెడ్డిపల్లె మండలాల్లోని అన్ని చెరువులకు 5మీటర్ల నీరు వదిలాము వెలిగల్లు ప్రాజెక్టు నుంచి 5నెలలు సాగునీటిని అందించాం ఎండ తీవ్రత ఎక్కువగా ఉండడంతో నీటి మట్టం తగ్గింది. కలెక్టర్ ఆదేశాల మేరకు రాయచోటి, గాలివీడు మండలాలకు తాగునీటిని అందిస్తున్నాం. రాయచోటి, గాలివీడు మండలాలకు తాగునీటిని అందిస్తున్నాం

రామమునెయ్య జేఈ వెలిగల్లు ప్రాజెక్టు

మహిళ ఆత్మహత్య

కడప (క్రైం), ఏప్రిల్ 13: కడప నగరం మృత్యుంజయకుంటలో వివాహిత పెద్దకుళ్లాయమ్మ (22) శుక్రవారం రాత్రి ఫ్యానుకు ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లు చిన్నచౌకు ఎస్ఐ రవికుమార్ తెలిపారు. కడప మృత్యుంజయకుంట వాసి పెద్దకుళ్లాయమ్మకి అనంతపురం వాసి కుళాయప్పతో ఏడాది కిందట వివాహమైంది. వీరికి 11 నెలల సంతానం కలదు. శుక్రవారం రాత్రి భార్యాభర్తల మధ్య చిన్నపాటి వాగ్వాదం చోటు చేసుకుంది. దీంతో భర్త పిల్లను తీసుకెళ్లడంతో తీవ్ర మనస్థాపంతో ఆమె ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలిపారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని రిమ్స్‌కు తరలించి ఈ మేరకు కేసు నమోదు చేశామన్నారు.

బాకీ చెల్లించలేదని దాడి - కేసు నమోదు

ప్రొద్దుటూరు క్రైం, ఏప్రిల్ 13: బాకీ డబ్బు చెల్లించకపోవడంతో తనను తీవ్రంగా కొట్టి గాయపరిచినట్లు వెంకటరమణ ప్రొద్దుటూరు రూరల్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. స్థానిక సుందరయ్యకాలనీ వాసి చెన్నమ్మ వద్ద రూ. 4 లక్షలు అప్పు చేశాడు. డబ్బు అడిగే క్రమంలో శనివారం సాయంత్రం చెన్నమ్మ, తన అల్లుడు హేమంత్ మిత్రుడు సురేష్ వెంకటరమణ ఇంటికి వెళ్లి డబ్బు అడిగారు. తమ పరిస్థితి బాగోలేదనడంతో హేమంత్ టేబుల్ ఫ్యాన్‌తో దాడి చేయగా వెంకటరమణకు స్వల్పగాయమైంది. కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

ఖాజీపేట, ఏప్రిల్ 13: పెన్నానది నుంచి అక్రమంగా ఇసుకను తలిస్తున్న ట్రాక్టర్‌ను పట్టుకున్నట్లు సీఐ రామాంజులు తెలిపారు. శనివారం ఉదయం అందిన సమాచారంతో అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్‌ను పట్టుకుని మైన్స్ అధికారులకు అప్పగించామన్నారు.

పెద్దిరెడ్డివి దిగజారుడు రాజకీయాలు

- జగన్ అరాచక పాలన
- కూటమితో దేశాభివృద్ధి
- నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి

రైల్వేకోడూరు, ఏప్రిల్ 13 : వైసీపీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి దిగజారుడు రాజకీయాలు చేస్తున్నాడని మాజీ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి ఆరోపించారు. రైల్వేకోడూరులోని చిట్వేలి రోడ్డులో ఉన్న విజయ కన్వెన్షన్ హాలులో టీడీపీ ఇన్‌చార్జి ముక్కా రూపానంద రెడ్డి ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన టీడీపీ, బీజేపీ, జనసేన కూటమి కార్యకర్తల నాయకుల ఆత్మీయ సమావేశంలో ఆయన మాట్లాడుతూ తాను కుటిల రాజకీయాలకు తావు లేకుండా ప్రజలకు సేవ చేయడమే పరమావధిగా పెట్టుకున్నానని తెలిపారు. రాష్ట్రాన్ని రెండు ముక్కలు చేయడానికి మనస్కరించకనాలుగు మాసాల ముందే ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేశానని, మూడున్నరేళ్లుగా రాజకీయాలకు దూరంగా ఉన్నానని తెలిపారు. రాష్ట్రంలో అరాచక పాలనను అంతం చేయడానికే బీజేపీలో చేరానన్నారు. వైఎస్ జగన్ రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించారని ఆరోపించారు. జగన్‌ను తాను జైలుకు పంపించానని పెద్దిరెడ్డి ఆరోపించడం సబబు కాదన్నారు. జగన్‌ను తాను జైలుకు పంపినట్లు వారి కుటుంబ సభ్యులు కూడా ఏనాడూ చెప్పలేదన్నారు. ప్రధాని నరేంద్రమోదీ ముఖ్యమంత్రి, ప్రధానమంత్రిగా పనిచేశాడన్నారు. 2014లో దేశం ఆర్థిక పరిస్థితి పదో స్థానంలో ఉండిందని, ప్రస్తుతం నరేంద్రమోదీ దానిని 5వ స్థానానికి తీసుకొచ్చారన్నారు. దేశంలో దారిద్ర్యరేఖకు దిగువ ఉన్న 25వేల కోట్ల మందిని మధ్య తరగతి కుటుంబాలుగా తీర్చిదిద్దారని కొనియాడారు. దేశవ్యాప్తంగా 370 ఎంపీ స్థానాల్లో బీజేపీ గెలుస్తోందన్నారు. ముఖ్యమంత్రిగా ఉన్న వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలో ఇసుక, భూములు, లిక్కర్, మైనింగ్ దోచేశారని విమర్శించారు. రాజంపేటలో అన్నమయ్య ప్రాజెక్టు తెగిపోతే దానిని పట్టించుకునే నాథుడే కరువయ్యాడని ఆందోళన వ్యక్తం చేశారు. వైఎస్.జగన్ ఆధ్వర్యంలో కోట్లాది రూపాయల అప్పులు తీసుకొని వచ్చి ప్రజలపై రుద్దారన్నారు. మదనపల్లి, పీలేరు, కలికిరి తదితర ప్రాంతాల్లో పెద్దిరెడ్డి వర్గాలు, ఆయన కంపెనీలు అనుమతులు లేకుండా అతివేగంగా ప్రాజెక్టులు నిర్మిస్తున్నారంటూ 100 కోట్ల జరిమానా విధించారని గుర్తు చేశారు. తాను ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో రాజంపేట, రైల్వేకోడూరు ప్రాంతాల అభివృద్ధికి సుమారు 1000 కోట్ల నిధులు మంజూరు చేశామని తెలిపారు. సీఎం సహాయ నిధి కింద కోట్ల రూపాయలను విడుదల చేశామన్నారు. రాజంపేట పార్లమెంటు బీజేపీ అభ్యర్థిగా తాను పోటీలో ఉన్నానని ప్రజలు తనను ఆశీర్వదించాలని కోరారు. రైల్వేకోడూరు కూటమి బలపరిచిన జనసేన అభ్యర్థి అరవ శ్రీధర్‌ను గెలిపించాలన్నారు. అందరూ కలిసికట్టుగా పనిచేసి కూటమిని గెలిపించుకోవాలని కోరారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు సాయిలోకేష్ మాట్లాడుతూ కూటమిక అనుకూల వాతావరణంఉందన్నారు. బూత్ స్థాయి నుంచి కార్యకర్తలు, నాయకులు విభేదాలు పక్కన పెట్టి సైనికుల్లా ఎన్నికల్లో పనిచేయాలన్నారు. టీడీపీ సీనియర్ నాయకులు కస్తూరి విశ్వనాథనాయుడు మాట్లాడుతూ కిరణ్‌కుమార్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో కోట్లాది రూపాయల నిధులు మంజూరు చేశారన్నారు. ఆయన రాజంపేట బీజేపీ పార్లమెంటు అభ్యర్థిగా ఉండటం హర్షణీయమన్నారు. బీజేపీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి పనతల సురేష్ మాట్లాడుతూ కూటమి చప్పుడు కొరముట్ల ఇంటి వరకు వినపడాలన్నారు. జనసేన మహిళా సర్పంచ్ కారుమంచి సంయుక్త మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో ఎలాంటిత అభివృద్ధికి నోచుకోలేదన్నారు. సీనియర్ మైనారిటీ నాయకులు బాబా సాహెబ్ మాట్లాడుతూ చంద్రబాబు హయాంలో మైనారిటీలకు ఎన్నో చేశారని జగన్ వచ్చిన తరువాత మైనారిటీలకు ఏమీ చేసింది లేదని విమర్శించారు. ప్రముఖ పారిశ్రామిక వేత్త మాచినేని విశ్వేశ్వరనాయుడు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం కొల్లగొట్టడం, దోచుకోవడం, దాచుకోవడంతోనే ఐదేళ్లు సరిపోయిందన్నారు. బీజేపీ రాష్ట్ర యువ నాయకుడు నాగోతు రమేష్‌నాయుడు మాట్లాడుతూ రాష్ట్రంలో చంద్రబాబు, కేంద్రంలో నరేంద్ర



ఆత్మీయ సమావేశంలో మాట్లాడుతున్న నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి

మోడీలు గెలవడం ఖాయమన్నారు. టీడీపీ రైల్వేకోడూరు పరిశీలకులు హేమాంబరధరావు మాట్లాడుతూ ఈ ఎన్నికలు అవినీతికి అభివృద్ధికి మధ్య జరుగుతున్నాయని ప్రజలు అవినీతి ప్రభుత్వాన్ని పారదోలేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. జనసేన రాష్ట్ర కార్యదర్శి తాతంశెట్టి నాగేంద్ర మాట్లాడుతూ రాజంపేటలో మిథున్‌రెడ్డి, రైల్వేకోడూరులో కొరముట్లను ఇంటికి పంపేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ సందర్భంగా పారిశ్రామికవేత్త గల్లా శ్రీనివాసులు బీజేపీలో చేరారు. తానా మాజీ అధ్యక్షుడు వేమన సతీష్, టీడీపీ యువ నాయకులు ముక్కా సాయి వికాస్‌రెడ్డి, బత్తిన వేనుగోపాల్‌రెడ్డి, పోతురాజు నవీన్, నార్జాల హేమరాజ్, బొక్కసం చలపతి, కల్లా చలపతి, గునిపాటి కిరణ్, నాయుడోరి రమణ, కట్ట గుండయ్య నాయుడు, గుత్తి నరసింహ, కొమ్మశివ, అజయ్‌బాబు, కె.కె.చౌదరి, లారీ సుబ్బరాయుడు, రామాంజులు, ఎన్ఎస్ఆర్, హస్తిచంద్రరాజు, మహిళా నాయకురాలు అనిత దీప్తి, సుప్రజ, జనసేన పార్టీ నాయకులు పగడాల వెంకటేష్, పగడాల చంద్రశేఖర్, పగడాల అంజనీ కుమార్, ఉత్తరాది శివకుమార్, శ్రీరామ్ గణేష్, జోగినేని మణి, మాదాసు నరసింహులు, బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ గడ్డం చంగల్‌రాజు, వాకచర్ల సుబ్బారావు, కిసాన్ మోర్చ అధ్యక్షులు జయప్రకాష్ నారాయణవర్మ, జిల్లా నాయకులు పులపత్తూరు రామసుబ్బారెడ్డి, బాల తదితరులు పాల్గొన్నారు.

200 వైసీపీ కుటుంబాలు టీడీపీలో చేరిక

రైల్వేకోడూరు, ఏప్రిల్ 13 : రైల్వేకోడూరు నియోజకవర్గంలోని చిట్వేలి మండలంలో పోల్లోపల్లి, నేతివారిపల్లె, సిద్ధిరెడ్డిపల్లి, కె.వి.ఆర్.ఆర్.పురం పంచాయతీలలో 200 వైసీపీ కుటుంబాలు టీడీపీ తీర్థం పుచ్చుకున్నాయి. టీడీపీ ఇన్‌చార్జి ముక్కా రూపానందరెడ్డి, తనయుడు సాయివికాస్‌రెడ్డి, చెర్లోపల్లి రంగయ్య, రాజుకుంట సర్పంచ్ నరసింహ, గొబ్బిళ్ల చంగల్‌రాయుడు, ఎంపీటీసీ శివయ్య ఆధ్వర్యంలో టీడీపీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. సిద్దారెడ్డిపల్లి సర్పంచ్ సేతు శంకరయ్య, నేతివారిపల్లె సర్పంచ్ గుండాల యాదవ్, పోలోపల్లి ఎంపీటీసీ కృష్ణయ్య యాదవ్, కె.వి.ఆర్.పురం, వెలగచర్ల వెంకటయ్య, ఆనాల నారాయణ, పోతినేని పెంచలయ్య, మంద మహేష్, తాళ్లపాక ఈశ్వరయ్య, ఆనాల రమణయ్య, యానాది, సేతు సురేంద్ర, చంద్ర, కిషోర రెడ్డి, సేతు నాగేశ్వర, తిరుమల శెట్టి చలపతి, నూరి సుబ్బరాయుడు, నరసింహులు, సత్యనారాయణ, మంద కన్నయ్య, ఈశ్వరయ్య, హరిబాబు, పగడాల వెంకటయ్య, పోలి సూరిబాబు, పవన్‌కుమార్‌రెడ్డి, మధు, పాపూరు నరసయ్య, పాపూరు వెంకటేష్, మునిగిల బుజ్జియ్య, సింగమాల నరసింహులు నూకరాజు శ్రీనివాసులు, శ్వేత లక్ష్మీ నరసయ్య, నాగేశ్వరరావు, ఈశ్వరయ్య, పేరూరు రమణయ్య, ఆనంద్, మట్టిపు శివయ్య, సనుబోయిన లాలూరు ప్రసాద్, మలికల మల్లికార్జున తదితరులు పార్టీలో చేరిన వారిలో ఉన్నారు.

వైద్యసేవలపై ప్రజల్లో నమ్మకం కలిగేలా పనిచేయాలి

సంబేపల్లె, ఏప్రిల్ 13: ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాల్లో వైద్య సేవలపై ప్రజల్లో నమ్మకం కలిగేలా వైద్య సిబ్బంది పని చేయాలని డీఎంహెచ్‌వో కొండయ్య తెలిపారు. శనివారం దేవపట్ల ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఓ వైద్యుడు విధులకు రాక పోవడంపై అసహనం వ్యక్తం



దేవపట్ల ఆరోగ్య కేంద్రంలో రికార్డులను పరిశీలిస్తున్న డీఎంహెచ్‌వో డాక్టర్ కొండయ్య

చేశారు. వైద్యులు అందుబాటు లో ఉండి మెరుగైన సేవలు అందించాలని తెలియజేశారు. వైద్య సిబ్బంది యాక్షన్ ప్లాన్ ఏర్పాటు చేసుకొని పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్, మహబూబ్‌బాషా, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వడదెబ్బపై ప్రజల్లో అవగాహన కల్పించాలి

సంబేపల్లె, ఏప్రిల్ 13: వేసవి తీవ్రత అధికమవుతున్న దృష్ట్యా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యుడు సూర్య నారాయణ రెడ్డి ఆదేశాల మేరకు శనివారం ప్రజలకు వడదెబ్బపై అవగాహన కల్పించినట్లు హెల్త్ అసిస్టెంట్ రవి శంకర్ తెలిపారు. ప్రజలు అత్యవసర సరిస్థితుల్లో తప్ప



వడదెబ్బపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్న హెల్త్ అసిస్టెంట్ రవిశంకర్

ప్రయాణించరాదని తెలియ జేశారు. వేడి తీవ్రతను బట్టి తగినంత తాగునీరు తప్పని సరిగా తీసుకోవాలన్నారు. ఓఆర్ఎస్ వల్ల ఉపయోగాలను తెలియ జేశారు. ఎలా తయారు చేసుకోవాలో అవ గాహన కల్పించారు. వడదెబ్బకు గు రైన వ్యక్తులు వైద్య సిబ్బంది సలహాలను పాటించాలని తెలియజేశారు. హెల్త్ అసి స్టెంట్ సుదర్శన్‌రాజు, ఎంఎల్‌హెచ్‌వో రామతులసి, 104 డీఈ రాజు, ఏఎన్ఎం రెడ్డెమ్మ, ఆశావర్కర్ రాములమ్మ, పలువురు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ ప్రభుత్వంలో రాజ్యాధికారం బీసీలకే..

చిన్నమండెం, ఏప్రిల్ 13: తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే బీసీలకే రాజ్యాధికారం అని రాయచోటి టీడీపీ అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి అన్నారు. దిన్నెమీద పల్లె, పొలిమేరపల్లెలో జరిగిన జయహో బీసీ ఆత్మీయ సమావేశంలో ఆయన మాట్లాడారు. టీడీపీ బీసీల ప్రభుత్వమని, బీసీల సామాజిక, ఆర్థిక, రాజకీయ పరిస్థితులు మెరుగుపరిచేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

రాయచోటిటౌన్: రాయచోటి మున్సిపాలిటీ పరిధిలోని మునెప్పగారిపల్లెలో ప్రచారం చేశారు. ఇంటింటికి వెళ్లి వైసీపీ ప్రభుత్వం గడిచిన ఐదేళ్లలో చేసిన అరాచకాలు, దౌర్జన్యాలు, దాడులు గురించి వివరిస్తూ రాష్ట్ర భవిష్యత్తును కాపాడుకోవాలంటే తెలు గుదేశం అధికారంలోకి రావాలన్న లక్ష్యంతో ప్రతి ఒక్కరూ టీడీపీకి అండగా నిలవాలని పిలుపునిస్తూ ప్రచారం చేశారు

నరసింహస్వామికి ప్రత్యేక పూజలు

గుర్రంకొండ, ఏప్రిల్ 13:గుర్రంకొండ మండలం తరిగొండలో కొలువైన లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శనివారం ఉదయాన్నేఅర్చన, పంచామృతాభిషేకం చేశారు. అనంతరం స్వామి వారిని ప్రత్యేకంగా అలంకరించారు.అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలను అందజేశారు. కార్యక్రమంలో అర్చకులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలి

- టీడీపీ జిల్లా అధ్యక్షుడు చమర్తి జగన్‌మోహన్‌రాజు

వీరబల్లి, ఏప్రిల్ 13: రాజంపేట టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి సుగవాసి బాలసుబ్రమణ్యం విజయం కోసం ప్రతి ఒక్క కార్యకర్త ఓ సైనికుడిలా పనిచేయాలని టీడీపీ జిల్లా అధ్యక్షుడు చమర్తి జగన్‌మోహన్‌రాజు తెలిపారు. శనివారం వీరబల్లి మండల కేంద్రంలో టీడీపీ మండల అధ్యక్షుడు భానుగోపాల్‌రాజు ఆధ్వర్యంలో నిర్వహించిన టీడీపీ, బీజేపీ, జనసేన పార్టీల కార్యకర్తల ఎన్నికల సన్నాహక సమావేశానికి ముఖ్య అతిథులుగా టీడీపీ జిల్లా అధ్యక్షుడు చమర్తి జగన్‌మోహన్‌రాజు, టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి సుగవాసి బాలసుబ్రమణ్యం హాజరయ్యారు. టీడీపీ కార్యకర్తలు బాణసంచా పేల్చి, గజమాలలతో జగన్‌మోహన్‌రాజు, బాల సుబ్రమణ్యంకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వారు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు రెడ్డెప్పరెడ్డి, సురేందర్ రెడ్డి, శ్రీధర్‌రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి తోళ్ల సురేంద్ర, మండల మహిళా అధ్యక్షురాలు నాగసుబ్బమ్మ, మట్లి సర్పంచ్ నాగార్జునాచారి, మాజీ సర్పంచులు నేతి రమణ, వెంకటరామరాజు, బొంగాని మల్లికార్జున, గ్రామ కమిటీల అధ్యక్షులు, మైనార్టీ, ఎస్సీ, బీసీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

కార్యకర్తలకు అందుబాటులో ఉంటా..

ఒంటిమిట్ట: పెన్నపేరూరు గ్రామంలో మండల టీడీపీ అధ్యక్షుడు గజ్జల నరసింహారెడ్డి ఇంట్లో టీడీపీ అభ్యర్థి సుగవాసి మాట్లాడుతూ మండలంలోని ప్రతి టీడీపీ కార్యకర్తను గుర్తించి గౌరవిస్తానని ప్రతి ఒక్కరూ పార్టీకి అవసరమని అందరినీ కలుపుకోవడమే తన ఉద్దేశమని అన్నారు. గ్రామ స్థాయిలో ప్రతి కార్యకర్త పనిచేసి టీడీపీ విజయానికి కృషి చేయాలని ఆయన అభ్యర్థించారు. క్షేత్రస్థాయిలో నిజాయితీగా పనిచేసిన వారిని గుర్తించి గౌరవిస్తామన్నారు. అనంతరం నాయకులతో కలిసి పరిచయ కార్యక్రమాన్ని ఏర్పాటు



సుగవాసి బాలసుబ్రమణ్యం, జగన్‌మోహన్‌రాజును సన్మానిస్తున్న కార్యకర్తలు

చేశారు. మండలంలో ఎలాంటి గ్రూపులు లేకుండా పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు అడ్వకేటు రామదాసు, గంజి సుబ్బరాయుడు, జింక శివ, శ్రీనివాస్ నాయుడు, టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కోదండరామాలయంలో పూజలు

సిద్దవటం: సిద్దవటం మండలం టక్కోలి ఎస్సీ కాలనీలోని సీతారామాలయాన్ని సుగవాసి బాలసుబ్రమణ్యం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిద్దవటం మండలంలో ఏప్రిల్ 16 నుంచి ఇంటింటి ప్రచారం చేస్తామన్నారు. కాగా, తాగునీటి సమస్యపై స్థానిక మహిళలు ఆయనకు ఫిర్యాదు చేయగా, కూతవేటు దూరంలో పెన్నానది ఉండగా కాలనీవాసులకు తాగునీరు అందించడంలో వైసీపీ ప్రభుత్వం విఫలమైందని, ఎలక్షన్ కోడ్ అమల్లో ఉండగా కొన్ని వాగ్దానాలు ఇవ్వలేమన్న విషయాన్ని ప్రతి ఒక్కరూ గమనించాలన్నారు. సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని గ్రామస్తులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కేంద్ర బలగాలతో నాకాబందీ

సిద్దవటం, ఏప్రిల్ 13 : మండలం లోని మాచుపల్లి, టక్కోలి గ్రామాల్లో శనివారం సీఐ పురుషోత్తం రాజు సిద్దవటం ఎస్ఐ పెద్ద ఓబన్న ఆధ్వర్యంలో కేంద్ర బలగాలు నాకాబందీ నిర్వహించాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలు ప్రశాం త వాతావరణంలో



వాహనాలు తనిఖీ చేస్తున్న సీఐ పురుషోత్తంరాజు

సార్వత్రిక ఎన్ని కలు నిర్వహించడమే లక్ష్యంగా, ప్రజల్లో భయాందోళనలను పోగొట్టి ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకునేలా ప్రశాంత వాతావరణం కల్పిస్తున్నట్లు తెలిపారు. అనం తరం బండి కనుమ వద్ద వాహనాలను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ బాబయ్య, ఎస్‌టీ కానిస్టేబుల్ ప్రవీణ్, పోలీసులు పాల్గొన్నారు.

జెడ్పీ హైస్కూల్‌లో వంటశాల ప్రారంభం

ఒంటిమిట్ట, ఏప్రిల్ 13: రిటైర్డ్ ప్రధానో పాధ్యాయుడు ఉన్నం లక్ష్మీనారాయణ జ్ఞాపకార్థం ఆయన కుటుంబ సభ్యులు మంటపంపల్లె జెడ్పీ హైస్కూల్‌లో నిర్మించిన డైనింగ్ హాల్‌ను విశ్రాంత పశుసంవర్ధక శాఖ ఉపసంచాలకులు అత్తలూరి శేషా చలపతి రావు శనివారం ప్రారంభించారు. 1973-76 మధ్యలో ఈ పాఠశాలలో



వంటశాలను ప్రారంభిస్తున్న దాత

చదివి ఉన్నత స్థితికి వెళ్లానని, చిన్నప్పుడు చదివిన పాఠశాలకు సాయం అందించాలన్న ఉద్దేశంతో తన బావ లక్ష్మీనారాయణ పేరుతో భోజనశాలను నిర్మించానన్నారు. ఇక్కడ చదివిన విద్యా ర్థులు ఉన్నత స్థితికి వెళ్లి చదివిన పాఠశాలను మర్చిపోకూడదని, చేతనైనంత సహా యం చేయాలని ఆయన కోరారు. భవిష్యత్తులో పాఠశాల అభివృద్ధికి ఎటువంటి సహకారం కావాలన్నా ముందుం టానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానో పాధ్యాయుడు శివరాం, రిటైర్డ్ కామర్స్ లెక్చరర్ ఉన్నం సుధాకర్‌రావు, ఉన్నం ఉమా మహేశ్వరరావు, లాయర్ ఆదినారాయణ రావు, ఉన్నం కిరణ్‌కుమార్, ఉన్నం నాగేంద్ర రావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

గిరిజనుల సంక్షేమం టీడీపీతోనే సాధ్యం

- రాష్ట్ర టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి ప్రసాద్‌బాబు


సుండుపల్లె, ఏప్రిల్ 13: టీడీపీ అధికారంలోకి వస్తేనే గిరిజనులు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తారని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సుగవాసి ప్రసాద్‌బాబు తెలిపారు. శనివారం మండలంలోని మాచిరెడ్డిగారిపల్లె గ్రామ పంచాయతీలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఎంపీ అభ్యర్థిగా నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి, రాజంపేట అసెంబ్లీ అభ్యర్థిగా సుగవాసి బాలసుబ్రమణ్యం పోటీ చేస్తున్నారని తెలియజేశారు. ఎంపీ అభ్యర్థికి కమలం గుర్తుకు ఒక ఓటు, ఎమ్మెల్యే అభ్యర్థికి సైకిల్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. తెలుగుదేశం ప్రభుత్వంలోనే మాచిరెడ్డిగారిపల్లె గ్రామ పంచాయతీలో రోడ్లు వేసినట్లు ప్రజలకు తెలియజేశారు. టీడీపీ, బీజేపీ, జనసేన కూటమి అధికారంలోకి రాగానే రూ.4 వేలు పింఛన్ ఇస్తామన్నారు. ప్రతి సామాజిక వర్గానికి చంద్రబాబునాయుడు న్యాయం చేస్తారన్నారు. ఈ కార్యక్రమం లో మండల టీడీపీ అధ్యక్షుబు రెడ్డెప్ప, క్లస్టర్ ఇన్‌చార్జి శివ



రెడ్డివారిపల్లెలో ప్రచారం చేస్తున్న సుగవాసి ప్రసాద్‌బాబు

కుమార్ నాయుడు, చప్పిడి రమేశ్‌నాయుడు, రాష్ట్ర ఎస్టీ సెల్ నాయకులు ఆనంద్‌నాయక్, ఎస్టీ సెల్ పార్లమెంట్ ఉపాధ్యక్షుడు చంద్రమౌళి, ఎల్వీ రమణ, ఎస్టీ సెల్ పార్లమెంట్ అధ్యక్షుడు రెడ్డినాయక్, మాలేపాటి సురేశ్‌నాయుడు, మడితాడు బాషా, చంద్రగిరి వెంకట్రమణ, మస్తాన్‌బాబు, పార్లమెంట్ అధికార ప్రతినిధి చిట్టెం రామచంద్ర, నాగసుబ్బయ్య, దామోధర్‌నాయుడు, జనసేన మహిళా నాయకురాలు రెడ్డిరాణి, రామ శ్రీనివాసులు, పెద్ద సంఖ్యలో టీడీపీ, జనసేన నాయకులు పాల్గొన్నారు.

వడ్డెర ఆత్మీయ సమావేశాన్ని జయప్రదం చేయండి



మాట్లాడుతున్న వడ్డెర సంఘం నేత జీవానందం

రాయచోటిటౌన్, ఏప్రిల్ 13: రాజ్యాధికారం లేక వడ్డెరలు ఎదుర్కొంటున్న సమస్యలు, కోల్పోయిన హక్కుల కోసం ఉద్యమిస్తామని వడ్డెర సంక్షే మ సంఘం నాయకులు పిలుపునిచ్చారు. శనివారం వారు వడ్డెర సంక్షేమ సం ఘం కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ ఈ నెల 14న ఆదివారం ఉదయం 10 గంటలకు రాయచోటి పట్టణంలోని అజయ్ రెసిడెన్సీలో నిర్వహించనున్న వడ్డెర్ల ఆత్మీయ సమావేశాన్ని జయప్రదం చేయాలని వారు పిలుపు నిచ్చారు. ఇప్పటికే ఈ సమావేశంపై వడ్డెపల్లెలను సందర్శించి వడ్డెర కులస్తులను కలిసి ఆహ్వానించామ న్నారు. నియోజకవర్గ వ్యాప్తం గా 20 శాతం ఓటర్లున్నా రాజకీయంగా 2 శాతం కూడా ప్రాధాన్యత లేక ఓట్ల యంత్రాలుగా మిగిలిపోయామని, ఈ ఆత్మీయ సమావేశం ద్వారా సంఘటితంగా పోరాడి కోల్పోయిన హక్కులను తిరిగి సాధించుకుందామన్నారు. ఈ కార్యక్రమంలో వడ్డెర సంఘం నేతలు జీవానందం, నాగముని, నాగార్జున, చంద్రశేఖర్, రామారావు, శివప్రసాద్, కోటేశ్వరరావు, నారాయణ, రామకృష్ణ, సూరి, రెడ్డెయ్య, మారుతీ శంకర్, శ్రీనివాసులు, శ్రీరాములు, రాంప్రసాద్, రామచంద్ర, రమణ, రామాంజులు, వెంకట్రమణ తదితరులు పాల్గొన్నారు.

నెలాఖరులోగా జనరల్ ఆస్పత్రి పనులు పూర్తిచేయాలి

మదనపల్లె టౌన్, ఏప్రిల్ 13: మదనపల్లె మెడికల్ కాలేజీకి అనుబంధంగా పట్టణంలో ప్రభుత్వాస్పత్రిలో నిర్మిస్తున్న అదనపు పడకల గదులు, మిగిలిన నిర్మాణాలను నెలాఖరులోగా పూర్తి చేయాలని ఏపీఎంఎస్ఐడీసీ ఎస్ఈ కృష్ణారెడ్డి ఆదేశించారు. శనివారం స్థానిక ప్రభుత్వాస్పత్రి వద్ద నిర్మిస్తున్న అదనపు పడకల గదులు, వాటర్ పైప్‌లైన్లు, మెట్ల నిర్మాణం, ర్యాంపులు, పడకల ఏర్పాటు తదితర పనులు మాత్రమే పెండింగ్‌లో వున్నాయన్నారు. వీటిని ఈనెలాఖరులోగా పూర్తి చేయాలని మెగా ఇంజనీరింగ్ సంస్థ సీజీఎం రాజేంద్రరెడ్డికి సూచించారు. ఇంకా ఏవైనా అవసరాలు ఉంటే నివేదికలు ఇవ్వాలని జనరల్ ఆస్పత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ ఎం.ఎస్.రాజును కోరారు. మెడికల్ కాలేజి ప్రిన్సిపాల్ డాక్టర్ జమున, ఏపీఎంఎస్ఐడీసీ ఈఈ అరవిందదేవి, డీఈ కరీముల్లాఖాన్, ఫోరెన్సిక్ ప్రొఫెసర్ డాక్టర్ బాబు పాల్గొన్నారు.

గుర్తు తెలియని వాహనం ఢీకొని వృద్ధుడి మృతి

పీలేరు, ఏప్రిల్ 13: పట్టణంలోని ఈద్గాహ్ వద్ద శనివారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో కామాటంవారిపల్లెకు చెందిన జి.శ్రీరాములు(71) మృతి చెందాడు. శనివారం ఉదయం 6 గంటల ప్రాంతంలో వ్యక్తిగత పనుల నిమిత్తం పీలేరు పాతబస్టాండుకు వెళుతుండగా ఈద్గాహ్ వద్ద గుర్తు తెలియని వాహనం ఢీకొంది. దీంతో అతనికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు ఆయనను పీలేరు ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించి బంధువులకు సమాచారం అందించారు. అయితే ఆయన ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. పీలేరు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

768 కర్ణాటక మద్యం ప్యాకెట్లు స్వాధీనం

- ఇద్దరు నిందితులు అరెస్టు.. ద్విచక్రవాహనం సీజ్

ములకలచెరువు, ఏప్రిల్ 13: ములకలచెరువు ఎస్ఈబీ స్టేషన్ పరిధిలోని పెద్దతిప్ప సముద్రం మండలంలో కర్ణాటక మద్యం పాకెట్లు స్వాధీనం చేసుకుని ఇద్దరు నిందితులను అరెస్టు చేసినట్లు ఎస్ఈబీ సీఐ రామ్మోహన్ తెలిపారు. మరగానిపల్లె చెక్‌పోస్టు వద్ద శనివారం తనిఖీలు నిర్వహిస్తుండగా ద్విచక్రవాహనంలో కర్ణాటక మద్యం ప్యాకెట్లు తీసుకెళ్తున్న ములకలచెరువు మండలం కాలువపల్లెకు చెందిన రాజు, రెడ్డెప్ప పట్టుబడడంతో, వారి నుంచి 768 కర్ణాటక మద్యం ప్యాకెట్లు స్వాధీనం చేసుకుని ద్విచక్ర వాహనాన్ని సీజ్ చేసినట్లు తెలిపారు. ఎస్ఈబీ సర్కిల్ పరిధిలోని ములకలచెరువు, పెద్దతిప్ప సముద్రం, తంబళ్లపల్లె, పెద్దమండ్యం మండలాల్లో కర్ణాటక మద్యం అమ్మకాలు, నాటు సారా తయారీ, అమ్మకాలు జరిగితే తన సెల్ నెంబర్ 9440902534కు సమాచారం అందించాలని కోరారు.

తేనెటీగల దాడిలో గాయపడిన వ్యక్తి మృతి

బి కొత్తకోట, ఏప్రిల్13: తేనెటీగల దాడిలో తీవ్రంగా గాయపడి ఓ వ్యక్తి మృతి చెందిన బి కొత్తకోట మండలంలో చోటు చేసుకుంది. మండలంలోని గుమ్మసముద్రం పంచాయతీ కొత్తపల్లికి చెందిన దంపతులు రామచంద్ర(62), ప్రమీలమ్మ(54) చింతకాయలు దులిపేందుకు శుక్రవారం గ్రామశివారులో వున్న ఓ చింతమాను వద్దకు వెళ్లారు. భర్త మాను ఎక్కి చింతకాయలు దులుపుతుండగా భార్య చెట్టుకింద కాయలు ఏరుతోంది. కొమ్మలు గట్టిగా వూపడంతో ఆ మానులో ఉన్న తేనెటీగలు రామచంద్రపై దాడి చేశాయి. చెట్టు దిగేలోపు శరీరం అంతా గాయపరిచాయి. కింద వున్న భార్య ప్రమీలమ్మను కుట్టాయి. వీరద్దరినీ శుక్రవారం మదనపల్లె ఏరియా ఆసుపత్రికి తరలించారు. రామచంద్ర పరిస్థితి విషమంగా వుండటంతో తిరుపతి రుయాకు రెఫర్ చేశారు. అక్కడ చికిత్స పొందుతూ రామచంద్ర శనివారం మృతి చెందాడు.

పవన్‌కల్యాణ్‌ను కలిసిన కోడూరు నేతలు

రైల్వేకోడూరు, ఏప్రిల్13 : జనసేన అధినేత పవన్‌కళ్యాణ్‌ను తిరుపతిలో శనివారం జనసేన పార్టీ అభ్యర్థి అరవ శ్రీధర్, టీడీపీ నాయకులు ముక్కా సాయివికాస్‌రెడ్డి, జనసేన రాష్ట్ర ప్రధాన తాతంశెట్టి నాగేంద్ర, రాజుకుంట సర్పంచ్ గుత్తి నరసింహ తదితరులు కలిశారు. ఈ సందర్భంగా పవన్‌కళ్యాణ్‌కు రైల్వేకోడూరులో రాజకీయ పరిణామాలను వివరించామని వారు తెలిపారు. రైల్వేకోడూరు త్వరలో ప్రచారానికి వస్తానని పవన్‌కళ్యాణ్ హామీ ఇచ్చారన్నారు.

పెద్ద దర్గాను సందర్శించిన సినీ నటుడు సప్తగిరి

కడప (కల్చరల్) ఏప్రిల్ 13. తెలుగు సినిమా హీరో.. హాస్యనటుడు సప్తగిరి శనివారం ప్రఖ్యాత పెద్దదర్గాను సందర్శించారు. ఆయనకు పెద్ద దర్గా ప్రతినిధులు దర్గాలోని ప్రధాన మజార్‌ల వద్ద ప్రార్థనలు చేయించి పూలచాదర్ సమర్పింపచేశారు. ఈ సందర్భంగా సప్తగిరి మాట్లాడుతూ దర్గాలో ఆధ్యాత్మికత ఉట్టిపడుతున్నదని, ప్రధానంగా మనసుకు ప్రశాంతత కలిగిందన్నారు. ఎప్పటినుంచో దర్గాను సందర్శించాలనే కోరిక నెరవేరడం సంతోషంగా వుందన్నారు. రానున్న రోజుల్లో మంచి సినిమాలు చేస్తున్నట్లు వెల్లడించారు. ఆ కోవలో తాను నటించిన పెళ్ళికాని ప్రసాద్, గోల్డ్‌మెన్ తదితర సినిమాలు త్వరలో రానున్నట్లు స్పష్టం చేశారు.

టీడీపీ, వైసీపీ వర్గీయులపై కేసు నమోదు

శ్రీరంగరాజపురం, ఏప్రిల్ 13: శ్రీరంగరాజపురం మండలం కొత్తపల్లిలో గొడవకు సంబంధించి టీడీపీ, వైసీపీ వర్గీయులపై కేసులు నమోదయ్యాయి. గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త హర్షవర్ధన్‌రెడ్డిపై.. చిత్తూరు వైసీపీ అభ్యర్థి విజయానందరెడ్డి డ్రైవరు స్కైలా కుమారుడు బానేష్, అతడి వర్గీయులు కలసి శుక్రవారం దాడి చేసిన విషయం తెలిసిందే. ఆ తర్వాత తమను కులం పేరుతో దూషించారని రివర్స్‌లో ధర్నాకూ దిగారు. పరస్పర ఫిర్యాదులపై కేసులను నమోదు చేసినట్లు ఎస్‌ఐ కుళాయప్ప తెలిపారు.

టీడీపీ శ్రేణులపై అట్రాసిటీ కేసు: వైసీపీకి చెందిన ధనూష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు టీడీపీ శ్రేణులు హర్షవర్ధన్‌రెడ్డి, సుదర్శన్‌రెడ్డి, మునికన్నారెడ్డి, సూరి రెడ్డి, నవీన్‌రెడ్డిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుతో పాటు 324, 34 ఐపీసీ సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు.

వైసీపీ శ్రేణులపై..: టీడీపీ కార్యకర్త హర్షవర్ధన్‌రెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు.. వైసీపీ శ్రేణులు సాము, సురేష్, ధనూష్, ధరణి, మోహన్, బానేష్, మణి తదితరులపై వివిధ సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు.

ఎన్నికల కోడ్ ఉల్లంఘన

చల్లావారిపల్లె ఎఫ్‌ఏపై టీడీపీ నేత ఫిర్యాదు



బ్యానర్‌లో ఎఫ్‌ఏ ఫొటో



సమావేశంలో పాల్గొన్న వెంకటరమణ

కల్లూరు, ఏప్రిల్ 13: పులిచెర్ల మండలం చల్లావారిపల్లె పంచాయతీ ఉపాధి హామీ పథకం క్షేత్ర సహాయకుడు (ఎఫ్‌ఏ) వెంకటరమణ ఎన్నికల కోడ్ ఉల్లంఘించాడని టీడీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముల్లంగి వెంకటరమణ శనివారం ఫిర్యాదు చేసినట్లు ఎంపీడీవో సురేష్‌బాబు తెలిపారు. మండలంలో శనివారం మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో వెంకటరమణ పాల్గొన్నాడని, ఓటర్లను ప్రభావితం చేసేలా ఫొటోలు, వీడియోలు ఉన్నాయంటూ ఆ ఫిర్యాదులో పేర్కొన్నారన్నారు. దీనిపై సోమవారం క్షేత్ర సహాయకుడిని విచారించనున్నట్లు ఎంపీడీవో తెలియజేశారు.

బీసీవైపీ వాహనాల ధ్వంసంపై కేసు నమోదు

పుంగనూరు, ఏప్రిల్ 13: సదుం మండలంలోని చిలకపాటివారిపల్లెలో శుక్రవారం రాత్రి జరిగిన బీసీవైపీ ప్రచార వాహనాల ధ్వంసంపై కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ మారుతి తెలిపారు. బీసీవైపీ ప్రచార వాహనాలు గ్రామంలోకి రావద్దు అంటూ వాటిపై కర్రలతో దాడి చేసిన హరినాథ్‌రెడ్డిపై కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు వివరించారు.

జనసేనానిని కలిసిన దగ్గుమళ్ల



పవన్‌తో చిత్తూరు ఎంపీ టీడీపీ అభ్యర్థి దగ్గుమళ్ల

చిత్తూరు సిటీ, ఏప్రిల్ 13: చిత్తూరు పార్లమెంటు టీడీపీ, బీజేపీ, జనసేన పార్టీల ఉమ్మడి అభ్యర్థి దగ్గుమళ్ల ప్రసాదరావు శనివారం తిరుపతిలో జనసేనాని పవన్ కల్యాణ్‌ను కలిశారు. చిత్తూరు పార్లమెంటు అన్నిరంగాల్లో అభివృద్ధి చెందాలంటే దగ్గుమళ్ల ప్రసాదరావును గెలిపించుకోవాలని ప్రజలకు పవన్ కల్యాణ్ పిలుపునిచ్చారు. ఆయన నిత్యం అందుబాటులో ఉండి పార్లమెంటు అభివృద్ధికి కృషిచేస్తారని చెప్పారు. చిత్తశుద్ధితో పనిచేస్తారని పేర్కొన్నారు.

టీడీపీ కూటమితోనే అభివృద్ధి

టీడీపీ, బీజేపీ, జనసేన కూటమితోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని చిత్తూరు పార్లమెంటు అభ్యర్థి దగ్గుమళ్ల ప్రసాదరావు అన్నారు. శనివారం చిత్తూరులో ఆయన జీడీ నెల్లూరు ముఖ్యనేతలతో సమావేశమయ్యారు. చంద్రబాబు ఆదేశాలమేరకు అందరం కలసికట్టుగా పనిచేసి ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులను గెలిపించాలన్నారు. సూపర్ సిక్స్. మ్యానిఫెస్టోలోని పథకాల గురించి ప్రజలకు వివరించాలన్నారు. నేతలు రుద్రయ్య నాయుడు, లోకనాథ నాయుడు, కార్జాల అరుణ, ఇందరమ్మ, జయశంకర్ నాయుడు, రాజేంద్ర, చెంగల్రాయ యాదవ్, స్వామిదాసు, రాజశేకర్, రెడ్డెప్ప, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

నేడు చిత్తూరుకు వంగవీటి రాధా

చిత్తూరు సిటీ, ఏప్రిల్ 13: చిత్తూరులో ఆదివారం నిర్వహించే బలిజల ఆత్మీయ సమావేశానికి రాష్ట్ర కాపుసంఘం నేత, మాజీ ఎమ్మెల్యే వంగవీటి రాధా రానున్నారు. ఉదయం 10 గంటలకు ఎమ్మెస్సార్ సర్కిల్‌లోని నాగయ్య కళాక్షేత్రం నుంచి అంబేడ్కర్ సర్కిల్, చర్చివీధి, పూలే విగ్రహం, ఆర్టీసీ బస్టాండు, కొంగారెడ్డిపల్లె మీదుగా ఎస్టేట్‌లోని ఆర్‌ఎల్ కల్యాణ మండపం వరకు ద్విచక్రవాహన ర్యాలీ ఉంటుందన్నారు. అనంతరం టీడీపీ, బీజేపీ, జనసేన ఉమ్మడి ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులను బలపరచాలనే అంశంపై సమావేశం నిర్వహిస్తారు.

ఈవ్‌టీజింగ్‌పై ప్రశ్నిస్తే ఆకతాయిల దాడులు

- పోలీసుల రక్షణ కోరితే కించపరిచేలా మాట్లాడారని తల్లిదండ్రుల ఆవేదన



సమావేశంలో మాట్లాడుతున్న కుబేంద్ర, బుజ్జి

చిత్తూరు సిటీ, ఏప్రిల్ 13: తమ కుమార్తెలను వేధిస్తున్న ఆకతాయిలను ప్రశ్నిస్తే దాడి చేశారని యాదమరి మండలం వెంకటాపురానికి చెందిన కుబేంద్ర, బుజ్జి దంపతులు ఆవేదన వ్యక్తంచేశారు. చిత్తూరు ప్రెస్‌క్లబ్‌లో శనివారం వీరు మాట్లాడారు. 'మాకు ఇద్దరు కుమార్తెలు, కుమారుడు ఉన్నారు. చిత్తూరులోని ప్రైవేట్ ఆస్పత్రి.. వస్త్ర దుకాణంలో పనులను ముగించుకుని వీరు యాదమరికి వస్తారు. ఈ క్రమంలో మా గ్రామానికి చెందిన శ్రీనివాసులు, చిట్టిబాబు, కిషోర్, గోపి, మధు, సురేష్ మరికొందరు ఆకతాయిలు వారిని ఈవ్ టీజింగ్ చేస్తున్నారు. ఈ విషయాన్ని ప్రశ్నించినందుకు వాళ్లు శుక్రవారం మా ఇంటికి వచ్చి దుర్భాషలాడి.. దౌర్జన్యం చేశారు. మారణాయుధాలతో విచక్షణారహితంగా భౌతిక దాడి చేశారు. కుబేంద్ర, అతడి కుమారుడు, కుమార్తెకు గాయాలయ్యాయి. దీనిపై యాదమరి పోలీసులకు ఫిర్యాదు చేస్తే పట్టించుకోకుండా కించపరిచేలా మాట్లాడారు. ఆకతాయిల వల్ల మా కుటుంబానికి ప్రాణ హాని ఉంది. ఎస్పీ స్పందించి ఆకతాయిల నుంచి మా కుటుంబానికి రక్షణ కల్పించాలి' అని వారు కోరారు.

కాణిపాకంలో భక్తుల రద్దీ



ఐరాల(కాణిపాకం), ఏప్రిల్ 13: ప్రముఖ పుణ్యక్షేత్రమైన కాణిపాకంలో శనివారం భక్తుల రద్దీ ఏర్పడింది. ఉదయం నుంచి స్వామి దర్శనార్థం అధిక సంఖ్యలో భక్తులు ఆలయానికి విచ్చేయడంతో క్యూలైన్లు పూర్తిగా నిండి పోయాయి.

'హైస్కూల్ ప్లస్' అన్నారు. ఉన్నత పాఠశాలల్లోనే జూనియర్ కళాశాలలను ప్రారంభించారు. దీనిని విద్యారంగంలో విప్లవాత్మక మార్పులుగా చెప్పుకొన్నారు. బోధకుల నుంచి సౌకర్యాల కల్పన వరకు నిర్లక్ష్యం చూపారు. ఫలితం చాలా వాటిల్లో అడ్మిషన్లే జరగలేదు. తాజా ఇంటర్ ఫలితాల్లో ఈ ఉన్నత పాఠశాలలు అట్టడుగున నిలిచాయి. 'హైస్కూల్ ప్లస్ కాదు.. మైనస్'గా మారాయి.

- చిత్తూరు (సెంట్రల్)

'హైస్కూల్ ప్లస్' కాదు.. మైనస్

- ఇంటర్ ఫలితాల్లో అట్టడుగున
- పలుచోట్ల సున్నా శాతం ఉత్తీర్ణత
- ప్రభుత్వ నిర్లక్ష్యంతో రెండేళ్లకే తుస్సుమన్న వైనం



వెదురుకుప్పం మండలం పచ్చికాపల్లంలో హైస్కూల్ ప్లస్ ఏర్పాటు చేసిన ఉన్నత పాఠశాల

జిల్లాలోని 20 ఉన్నత పాఠశాలల్లో 2022-23 విద్యాసంవత్సరంలో 'హైస్కూల్ ప్లస్' ప్రారంభించారు. మూడో తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు ఈ పాఠశాలల్లో చదువుకునే అవకాశం కల్పించారు. ఉన్నత పాఠశాల వరకు విద్యార్థుల సంఖ్య బాగున్నా.. హైస్కూల్ ప్లస్‌లో చేరడానికి పెద్దగా ఆసక్తి చూపలేదు. ఈ హైస్కూల్ ప్లస్‌లో ఎంపీసీ, బైపీసీ, సీఈసీ గ్రూపులు.. ఒక్కో గ్రూపులో 40 మంది చొప్పున ఏటా 120 మంది విద్యార్థులు, రెండేళ్లకు 240 మంది ఉండాలి. ఈ లెక్కన 20 ఉన్నత పాఠశాలల్లో రెండేళ్ల కాలంలో 4800 మంది విద్యార్థులు ఉండాలి. కానీ ఉండేది 606 మందే. తొలి విద్యా సంవత్సరంలో 406 మంది చేరగా.. 2023-24లో ఆ సంఖ్య 200 మాత్రమే.

ఒక్కరూ చేరలేదు

పెనుమూరు మండలం ఉగ్రాణంపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో ఇప్పటి వరకు ఒక్క అడ్మిషన్ కూడా జరగలేదు. బంగారుపాళ్యం, జీడీ నెల్లూరు, కార్వేటినగరం, పెద్దపంజాణి, సదుం, తవణంపల్లె, వెదురుకుప్పం మండలాల్లోని హైస్కూల్ ప్లస్‌లో ఈ ఏడాది ఎవరూ చేరలేదు.

అధ్యాపకులు అంతంతమాత్రమే

ఆయా గ్రూపుల్లోని విద్యార్థుల సంఖ్య ఆధారంగా అధ్యాపకులను నియమించాలి. కానీ, పలు గ్రూపుల్లో విద్యార్థులు లేకపోవడంతో అధ్యాపకుల నియామకం కూడా అంతంత మాత్రంగానే ఉంది. తెలుగు, ఇంగ్లీష్, మ్యాథ్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ, బోటనీ, జువాలజీ, సివిక్స్, ఎకనామిక్స్, కామర్స్ ఇలా సబ్జెక్టుల వారీగా ఒక్కో పాఠశాలలో 10 మంది చొప్పున జిల్లాలో 200 మంది అధ్యాపకులు ఉండాలి. కానీ, 124 మంది అధ్యాపకులను నియమించారు. ఉగ్రాణంపల్లిలో ఒక్క విద్యార్థి కూడా లేకపోవడంతో నియామకం చేపట్టలేదు

ఉచితాలు లేనట్లే..!

ప్రభుత్వ బడుల్లో చదివే విద్యార్థులకు అన్ని ఉచిత సౌకర్యాలు కల్పిస్తామని చెప్పిన ప్రభుత్వం.. హైస్కూల్ ప్లస్‌లోని విద్యార్థులకు ఆ ఉచితాలు ఎత్తి వేసింది. ఇంటర్మీడియట్ విద్యార్థులకు రెండేళ్లుగా ఉచిత పాఠ్యపుస్తకాలు అందించలేదు. నోట్ పుస్తకాలు, యూనిఫాం, మధ్యాహ్న భోజన పథకం ఊసే లేదు.

ఔను.. అక్కడ బైపీసీలో అందరూ ఫెయిల్!

వెదురుకుప్పం, ఏప్రిల్ 13: ఔను అక్కడ బైపీసీ గ్రూపులో ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరం పరీక్ష రాసిన విద్యార్థులందరూ ఫెయిలయ్యారు. శుక్రవారం విడుదలైన ఇంటర్మీడియట్ ఫలితాల్లో వెల్లడయ్యాయి. వెదురుకుప్పం మండలం పచ్చికాపల్లం జడ్పీ ఉన్నత పాఠశాలను వైసీపీ ప్రభుత్వ హయంలో హైస్కూల్ ప్లస్ కాలేజీగా మార్చారు. కానీ, ఫలితాలు మాత్రం అక్కడ దారుణంగా ఉంది. విద్యార్థుల సంఖ్య కూడా ఎక్కువ కాదండోయ్.

ఫలితాలపై దారుణ ప్రభావం

- ఎస్‌ఆర్ పురం మండలం 49 కొత్తపల్లిమిట్టలోని హైస్కూల్ ప్లస్‌లో ఇంటర్ ఫస్టియర్ ఎంపీసీ, బైపీసీలో 16 మందికి ముగ్గురే ఉత్తీర్ణులయ్యారు. సెకండియర్‌లో బైపీసీలో ముగ్గురికి ఒకరే పాసయ్యారు. ఈ పాఠశాలలో మ్యాథ్స్ సబ్జెక్టుకు అధ్యాపకులు లేరు.
- నింద్రలో సెకండియర్ ఇంటర్‌లో 26 మందికి గాను ఇద్దరు మాత్రమే పాసయ్యారు.
- పాలసముద్రం మండలం ఎస్‌ఆర్ కండ్రిగ హైస్కూల్‌లో ఫస్టియరులో 9 మందికి గాను ఐదుగురు.. సెకండియర్‌లో 14 మందికి గాను ముగ్గురు ఉత్తీర్ణులయ్యారు.
- చౌడేపల్లె మండలం జడ్పీ బాలికల జూనియర్‌లోని హైస్కూల్ ప్లస్‌లో.. ఫస్టియర్ ఎంపీసీలో 12 మందికి గాను 9 మంది.. సీఈసీలో 10 మందికి గాను ఆరుగురు ఉత్తీర్ణులయ్యారు.
- పులిచెర్ల మండలం కల్లూరులో సెకండియర్ ఎంపీసీలో 8 మందికి నలుగురు.. కార్వేటినగరం బాలికల జడ్పీ ఉన్నత పాఠశాలలోని ఫస్టియర్ బైపీసీలో 16 మందికి ఏడుగురు.. సీఈసీలో 19 మందికి ముగ్గురు పాసయ్యారు.
- విజయపురం మండలంలో ఫస్టియర్‌లో 18 మంది.. సెకండియర్ ఇంటర్‌లో 21 మంది ఉండగా.. ఏడాదికి ఇద్దరు చొప్పున నలుగురే ఉత్తీర్ణులయ్యారు. బంగారుపాళ్యం మండలం గుండ్లకట్టమంచిలో ఫస్టియర్ బైపీసీలో పది మంది, సీఈసీలో ఎనిమిది మంది చదువుతుండగా.. గ్రూపునకు ఒకరు చొప్పున ఇద్దరే పాసయ్యారు.

అక్కడ సున్నా ఫలితాలు

- సోమలలో ఫస్టియర్ ఇంటర్‌లో ఆరుగురు, సెకండియర్ ఇంటర్‌లో ఏడుగురు బాలికలు ఉండగా.. వీరంతా ఫెయిలయ్యారు. సున్నా ఫలితాలు వచ్చాయి.
- పులిచెర్ల మండలం కల్లూరులో ఫస్టియర్ బైపీసీలో పది మంది, ఎంపీసీలో ఆరుగురు, సెకండియర్ బైపీసీలో ఆరుగురు కలిపి 26 మందీ ఫెయిలయ్యారు.
- నింద్రలో ఫస్టియర్ ఇంటర్‌లో ఉన్న 18 మందీ ఫెయిలయ్యారు.

ఆ పాఠశాలలు పనిచేయాలి

చిత్తూరు (సెంట్రల్), ఏప్రిల్ 13: టెన్త్ పరీక్షల కేంద్రాలుగా ఉన్న పాఠశాలలు ఆదివారం రోజుల్లో తప్పనిసరిగా పనిచేయాలని డీఈవో దేవరాజు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఏదైనా పాఠశాల పదో తరగతి పరీక్ష జరిగిన దినాల్లో మధ్యాహ్నం పనిచేసి, 220 పనిదినాలు ఉన్నచో అలాంటి పాఠశాలలు ఆదివారం పనిచేయవలసిన అవసరం లేదని డీఈవో ఆ ప్రకటనలో స్పష్టం చేశారు.

పరిశ్రమల స్థాపనకు సహకారం అందించా

- టీడీపీ అధికారంలోకి వచ్చాక మరింత ప్రోత్సహిస్తాం
- మాజీ మంత్రి అమరనాథరెడ్డి



సమావేశంలో ప్రసంగిస్తున్న అమరనాథరెడ్డి

పలమనేరు, ఏప్రిల్ 13: పలమనేరు ప్రాంత యువతకు ఉపాధి కల్పించేందుకు పరిశ్రమల స్థాపనకోసం పరిశ్రమల శాఖ మంత్రిగా ఉన్నప్పుడు తనవంతు సహకారాన్ని అందించానని అమరనాథరెడ్డి తెలిపారు. పలమనేరు సమీపంలోని పారిశ్రామిక వాడలో ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలతో నిర్వహించిన సమావేశంలో ఆయన ప్రసంగించారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో అమలు చేసిన సులభ, సరళతరమైన పారిశ్రామిక విధానాలు.. అప్పట్లో ఏర్పాటుచేసిన పరిశ్రమలు, పారిశ్రామిక వేత్తలకు ఆనాడు తాను కల్పించిన సౌకర్యాలను వివరించారు. టీడీపీ అధికారంలోకి వచ్చాక పారిశ్రామికవేత్తలను మరింత ప్రోత్సహించేలా విధానాలు ఉంటాయని స్పష్టం చేశారు. అందువల్ల రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని ఆదరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆటోనగర్ యూనియన్ నాయకులు రాజా, అమరనాథరెడ్డి, జగదీష్, శ్రీనివాసులు, సంతోష్, మాబాషా, హేమంత్‌నాయుడు, సుబ్బు, టీడీపీ నాయకులు ఆర్వీ బాలాజి, ఆర్బీసీ కుట్టి, గిరిబాబు, నాగరాజు, ఖాజా, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.





తుంబపాళ్యం జడ్పీ హైస్కూల్‌లో విద్యార్థులకు క్రీడాసామగ్రిని అందజేస్తున్న ఎన్‌పీ ఇషిక, నివేదిత - క్రీడా పరికరాలు సీజ్ చేసిన ఫ్లయింగ్ స్క్వాడ్

క్రీడాపరికరాలు సీజ్

బంగారుపాళ్యం, ఏప్రిల్ 13: మండలంలోని నలగాంపల్లె గ్రామానికి చెందిన విక్రమ్ కుమార్తె ఎన్‌పీ ఇషిక, తన స్నేహితురాలు నివేదితలు బెంగళూరులో చదువుకుంటూ క్రీడాకారిణులుగా రాణిస్తున్నారు. తమ స్వగ్రామంలో చదువుకుంటున్న నిరుపేద విద్యార్థులకు క్రీడలపై ఆసక్తి పెంపొందించేందుకు ఆ ఇద్దరు స్నేహితురాళ్లు కలసి కొంత డబ్బులు కూడబెట్టుకుని క్రీడాపరికరాలు అందించాలని నిశ్చయించుకుని ఇషిక తండ్రి విక్రమ్‌కు తెలియజేశారు. శనివారం క్రీడా పరికరాలను కొనుగోలు చేసి తుంబపాళ్యం జడ్పీ హైస్కూల్ విద్యార్థులకు అందజేశారు. ఈ సమయంలో అదే గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న పూతలపట్టు నియోజకవర్గ వైసీపీ అభ్యర్థి సునీల్ కుమార్, అతడి అనుచరులు పాఠశాల వద్దకు చేరుకుని హెచ్‌ఎంను ప్రశ్నించారు. ఎన్నికల కోడ్ ఉన్నందున ఎలా అనుమతిస్తారని డీఈవోకు ఫోన్ ద్వారా సమాచారం తెలియపరిచారు. దీంతో డీఈవో ఆదేశాల మేరకు ఎంఈవో నాగేశ్వరరావు పాఠశాలకు చేరుకుని హెచ్‌ఎం, ఉపాధ్యాయులతో మాట్లాడి డీఈవోకు నివేదిక పంపనున్నట్లు తెలిపారు. పాఠశాలకు ఫ్లయింగ్ స్క్వాడ్ చేరుకుని రూ.10వేలు విలువ చేసే క్రీడాసామగ్రిని స్వాధీనపరుచుకుని బంగారుపాళ్యం పోలీసులకు అప్పగించారు. దీంతో విక్రమ్‌పై కేసు నమోదు చేశారు. కాగా తుంబపాళ్యం పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులు మాట్లాడుతూ ప్రభుత్వం మా పిల్లలకు ఎలాంటి క్రీడా సామగ్రిని సమకూర్చలేదని, మా పిల్లలకు ఏదైనా సాయం చేయండని మేమే ఎన్‌పీ విక్రమ్‌ను కోరామని చెప్పారు. దీనిపై వైసీపీ వారు రాద్ధాంతం చేయడం తగదని విద్యార్థుల తల్లిదండ్రులు వాపోయారు. అనంతరం ఎంఈవోకు, హెచ్‌ఎంకు అర్జీ ద్వారా తెలియజేశారు.

కాస్త తగ్గిన ఎండ.. అయినా ఉక్కపోత

చిత్తూరు, ఏప్రిల్ 13: జిల్లాలో శనివారం కాస్త ఎండ తగ్గింది. ఉదయం నుంచి మోడంగానే ఉన్న వాతావరణం సాయంత్రం 4 గంటలకు ఎండ వేడిమితో జనం అల్లాడిపోయారు. ఉక్కపోత తగ్గకపోవడంతో అవస్థ పడ్డారు. జిల్లాలో అత్యధికంగా నగరి, నింద్రలో 39.7 డిగ్రీల చొప్పున ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. మండలాల వారీగా.. విజయపురం, శ్రీరంగరాజపురంలో 38.4, గుడిపాలలో 38.3, తవణంపల్లె, సోమలలో 38.1, పాలసముద్రంలో 37.7, చౌడేపల్లె, పుంగనూరులో 37.4, చిత్తూరు, కార్వేటినగరంలో 37.1, ఐరాల, కుప్పం, పులిచెర్ల, రొంపిచెర్లలో 36.7, సదుంలో 36.6, గంగవరం, బంగారుపాళ్యంలో 36.4, గంగాధరనెల్లూరు, గుడుపల్లెలో 36.3, పలమనేరు, పెనుమూరు, వెదురుకుప్పంలో 36.2, పెద్దపంజాణిలో 36.0, శాంతిపురంలో 35.5, వి.కోటలో 35.4, పూతలపట్టులో 34.7, యాదమరిలో 34.5, బైరెడ్డిపల్లె, రామకుప్పంలో 34.2 డిగ్రీల చొప్పున ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.

నల్లబెల్లం తరలిస్తున్న వాహనం పట్టివేత



పోలీసులు స్వాధీనం చేసుకున్న వాహనం

రామకుప్పం, ఏప్రిల్ 13: రామకుప్పం మండలం విజలాపురం సమీపంలోని సంతమిట్ట వద్ద శనివారం సాయంత్రం నల్లబెల్లం తరలిస్తున్న వాహనాన్ని పోలీసులు పట్టుకున్నారు. సిబ్బందితో కలిసి ఎస్‌ఐ శివకుమార్ చేపట్టిన వాహనాల తనిఖీల్లో ఈ వాహనం పట్టుబడింది. కర్ణాటక రాష్ట్రం బంగారుపేట నుంచి 80బస్తాల నల్లబెల్లంతో.. తమిళనాడు రాష్ట్రం వేలూరుకు తీసుకెళుతున్నట్లు వాహనంలోని వ్యక్తులు బిల్లులు చూపారని ఎస్‌ఐ తెలిపారు. దీనిపై తాము విచారణ జరుపుతున్నామన్నారు.

ఆ బెల్లం వీర్నమలకు తరలుతున్నదే?

ఈ బిల్లులో చూపినట్లు బంగారుపేట నుంచి వేలూరుకు వెళ్లాలంటే.. కేజీఎఫ్, వి.కోట, పేర్నాంబట్టు మీదుగా వెళ్లాలి. కానీ పోలీసులు దానిని రామకుప్పం మండలంలో స్వాధీనం చేసుకున్నారు. అంటే.. వీర్నమలకు చెందిన ఓ ప్రముఖ వ్యక్తి కొన్నేళ్ళుగా నల్లబెల్లం దందా నడుపుతున్నట్లు తెలిసింది. తప్పుడు బిల్లులతో బంగారుపేట నుంచి నల్లబెల్లం తీసుకొచ్చి రామకుప్పం, కుప్పం మండలాల సరిహద్దుల్లోని అటవీప్రాంతాల్లో సారా తయారీదారులకు రెట్టింపు ధరలకు విక్రయిస్తున్నట్లు సమాచారం.

48 ఏళ్ల పురుషుడికి 38ఏళ్ల మహిళ గుండె

శ్రీ పద్మావతి హృదయాలయలో 14వ గుండె మార్పిడి ఆపరేషన్ విజయవంతం



కర్నూలు నుంచి తీసుకొచ్చిన గుండెను శ్రీ పద్మావతి హృదయాలయలోకి తీసుకు వెళుతున్న వైద్యులు

తిరుపతి(వైద్యం), ఏప్రిల్ 13: తాను చనిపోతూ మరో ముగ్గురి ప్రాణాలను కాపాడింది ఓ యువతి. కడప జిల్లా ప్రొద్దుటూరుకు చెందిన కృష్ణవేణి (38)కి ప్రమాదవశాత్తు తలకు బలమైన గాయం తగలడంతో కర్నూలు కిమ్స్ ఆసుపత్రిలో చేర్పించారు.పరీక్షించిన వైద్యులు ఆమె బ్రెయిన్ డెడ్ అయినట్టు నిర్ధారించారు. అవయవ దానం చేయాలని వైద్యులు అభ్యర్థించగా ఆమె కుటుంబ సభ్యులు అంగీకరించారు.ఆమె కిడ్నీని కర్నూలు ప్రభుత్వ ఆస్పత్రికి, గుండెను, లివర్‌ను తిరుపతికి తరలించేందుకు అధికారులు ఏర్పాట్లు చేశారు.తిరుపతికి హెలికాప్టర్‌లో తరలించిన గుండె, లివర్‌ను గ్రీన్ ఛానల్ ద్వారా ఆస్పత్రులకు చేర్చారు. మధ్యాహ్నం 12.30 గంటలకు గుండె శ్రీ పద్మావతి హృదయాలయానికి, లివర్ స్విమ్స్ ఆస్పత్రికి చేరుకున్నాయి.హృదయాలయ డైరెక్టర్ డాక్టర్ శ్రీనాథరెడ్డి ఆధ్వర్యంలో కృష్ణాజిల్లాకు చెందిన బాబూరావు (48)కు ఆ గుండెను వైద్యులు సుమారు 7 గంటలపాటు శ్రమించి అమర్చారు.దీంతో హృదయాలయ ఆస్పత్రిలో వరుసగా 14వ గుండె మార్పిడి ఆపరేషన్ విజయవంతంగా ముగిసినట్టైంది.స్విమ్స్‌కు చేర్చిన లివర్‌ను త్వరలో అవసరమైన పేషెంటుకు అమర్చనున్నారు.

అక్రమ మద్యం, నాటుసారాపై ముమ్మర దాడులు



ఎస్ఈబీ అధికారులకు సూచనలిస్తున్న అసిస్టెంట్ కమిషనర్ సుధాకర్‌రెడ్డి

మదనపల్లె టౌన్, ఏప్రిల్ 13: ఎన్నికల సమయంలో ఓటర్లను ప్రలోభపెట్టేందుకు మద్యం, నాటుసారా రవాణా, విక్రయాలపై ముమ్మరంగా దాడులు నిర్వహించాలని ఎస్ఈబీ అసిస్టెంట్ కమిషర్ సుధాకర్‌రెడ్డి ఆదేశించారు. శనివారం సాయంత్రం స్థానిక ఏఈఎస్ కార్యాలయంలో ఎస్ఈబీ సీఐలు, ఎస్ఐలతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల కోడ్ అమలు అయినప్పటి నుంచి ఎస్ఈబీ అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. కర్ణాటక సరిహద్దులో ప్రత్యేక నిఘాపెట్టి అక్రమ మద్యం రవాణాను అడ్డుకోవాలన్నారు. నాటుసారా తయారీ, విక్రయాలపై నిఘా పెట్టాలన్నారు. ఈసీ ఆదేశాలను తూచా తప్పకుండా పాటించాలని సూచించారు సమావేశంలో మదనపల్లె, వాల్మీకిపురం, పీలేరు ఎస్ఈబీ స్టేషన్‌ల సీఐలు సిబ్బంది పాల్గొన్నారు.

ములకలచెరువులో: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో కర్ణాటక మద్యం విక్రయాలు, రవాణాపై, నాటు సారా తయారీ కేంద్రాలపై దాడులు ముమ్మరం చేయాలని ఎస్ఈబీ అసిస్టెంట్ కమిషనర్ సుధాకర్‌రెడ్డి ఆదేశించారు. ములకలచెరువు ఎస్ఈబీ స్టేషన్‌ను శనివారం ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులు పరిశీలించి పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మద్యం కేసుల్లో పట్టుబడ్డ పాత నిందితులందరినీ బైండోవర్ చేయాలన్నారు. మద్యం అక్రమ నిల్వలు, పాత నేరస్థుల కదలికలపై ప్రత్యేక నిఘా ఉంచాలన్నారు. కర్ణాటక రాష్ట్ర సరిహద్దుల్లో ఏర్పాటు చేసిన చెక్‌పోస్టుల్లో నిరంతరం వాహనాల తనిఖీ చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఈబీ సీఐ రామ్మోహన్, సిబ్బంది పాల్గొన్నారు.

వాహనం ఢీకొని వృద్ధుడి మృతి

పీలేరు, ఏప్రిల్ 13: పీలేరు పట్టణంలో శనివారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో కామాటంవారిపల్లెకు చెందిన జి.శ్రీరాములు(71) అనే వృద్ధుడు మృతి చెందాడు. కామాటంవారిపల్లెకు చెందిన శ్రీరాములు వ్యక్తిగత పనుల నిమిత్తం పీలేరు పాతబస్టాండుకు వస్తుండగా గుర్తు తెలియని వాహనం ఢీకొంది. దీంతో అతనికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ విషయం గమనించిన స్థానికులు ఆయనను పీలేరు ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించి బంధువులకు సమాచారం అందించారు. అయితే ఆయన ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. పీలేరు పోలీసులు సీసీ టీవీ ఫుటేజీల ద్వారా కేసు దర్యాప్తు చేస్తున్నారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి



రామచంద్ర (ఫైల్‌ఫోటో)

బి.కొత్తకోట, ఏప్రిల్13: తేనెటీగల దాడిలో తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో చికిత్సపొందుతున్న రామచంద్ర(62) అనే వ్యక్తి శనివారం మృతి చెందాడు. బి.కొత్తకోట మండలంలోని గుమ్మసముద్రం పంచాయతీ కొత్తపల్లికి చెందిన రామచంద్ర(62), ప్రమీలమ్మ(54) దంపతులు చింతకాయలు దులిపేందుకు శుక్రవారం గ్రామశివారులో వున్న ఓ చింతమాను వద్దకు వెళ్లారు. భర్త మాను ఎక్కి చింతకాయలు దులుపుతుండగా భార్య చెట్టుకింద కాయలు ఏరుతోంది. కొమ్మలు గట్టిగా వూపడంతో ఆ మానులో ఉన్న తేనెటీగలు లేచి రామచంద్రపై దాడి చేశాయి. చెట్టు దిగేలోపు శరీరం అంతా గాయపరిచాయి. కింద వున్న భార్య ప్రమీలమ్మను కుట్టాయి. వారద్దరినీ శుక్రవారం మదనపల్లె ఏరియా ఆసుపత్రికి తరలించారు. వారిలో రామచంద్ర పరిస్థితి విషమంగా ఉండటంతో తిరుపతి రుయాకు రెఫర్ చేశారు. అక్కడ చికిత్స పొందుతూ రామచంద్ర శనివారం మృతి చెందాడు.

768 కర్ణాటక మద్యం ప్యాకెట్లు స్వాధీనం

● ఇద్దరు నిందితుల అరెస్టు..ద్విచక్ర వాహనం సీజ్



పట్టుబడ్డ కర్ణాటక మద్యం ప్యాకెట్లతో ఎస్ఈబీ సీఐ రామ్మోహన్

ములకలచెరువు, ఏప్రిల్ 13: ములకలచెరువు ఎస్ఈబీ స్టేషన్ పరిధిలోని పెద్దతిప్పసముద్రం మండలంలో శనివారం దాడులు నిర్వహించి 768 కర్ణాటక మద్యం పాకెట్లు స్వాధీనం చేసుకుని ఇద్దరు నిందితులను అరెస్టు చేసినట్లు ఎస్ఈబీ సీఐ రామ్మోహన్ తెలిపారు. జిల్లా ఎస్పీ, ఆడిషినల్ ఎస్పీ ఆదేశాల మేరకు మరగానిపల్లె చెక్‌పోస్టు వద్ద తనిఖీలు నిర్వహించి ద్విచక్ర వాహనంలో కర్ణాటక మద్యం ప్యాకెట్లు తీసుకెళ్తున్న ములకలచెరువు మండలం కాలువపల్లెకు చెందిన రాజు, రెడ్డెప్పలను అరెస్టు చేసినట్లు చెప్పారు. ఈ సందర్భంగా వారి వద్ద నుంచి 768 కర్ణాటక మద్యం ప్యాకెట్లు స్వాధీనం చేసుకుని ద్విచక్రవాహనాన్ని సీజ్ చేసినట్లు పేర్కొన్నారు. ఎస్ఈబీ సర్కిల్ పరిధిలోని ములకలచెరువు, పెద్దతిప్పసముద్రం, తంబళ్లపల్లె, పెద్దమండ్యం మండలాల్లో ఎక్కడైనా కర్ణాటక మద్యం, నాటు సారా తయారీ, అమ్మకాలు జరిగితే సెల్ నెంబర్ 9440902534కు సమాచారం అందించాలని కోరారు.

నేడు చేనేత కార్మికులకు ఉచిత వైద్యశిబిరం

మదనపల్లె అర్బన్, ఏప్రిల్ 13: స్థానిక కాట్లాటపల్లె రోడ్డులోని ప్రసన్న ఆంజనేయస్వామి ఆలయంలో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు చేనేత కార్మిక కుటుంబాలకు చేనేత కార్మిక యూనియన్ ఏపీ వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం నిర్వహిస్తున్నట్లు ఆ యూనియన్ ఉపాధ్యక్షుడు రాంమోహన్ తెలిపారు. చేనేత కార్మిక కుటుంబాలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

రేపు పెన్షనర్ల సమావేశం

మదనపల్లె అర్బన్, ఏప్రిల్ 13: మదనపల్లెలోని ఎన్జీవో హోంలో ఈ నెల 15న పెన్షనర్ల సమావేశం నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం కార్యదర్శి బి. వెంకటరమణ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా అఖిలభారత పెన్షనర్స్ పెడరేషన్ కార్యదర్శి, మాజీ ఏపీ రాష్ట్ర ఎన్జీవో అసోసియేషన్ అధ్యక్షుడు పూర్ణచంద్రరావు పాల్గొంటారని తెలిపారు. కావున మదనపల్లె లోని పెన్షనర్లు అందరూ ఉదయం 11 గంటలకు నిర్వహించే సమావేశానికి హాజరు కావాలని ఆయన కోరారు.

ఎన్నికల కోసం ఈవీఎంలు వచ్చాయి



మదనపల్లెకు చేరుకున్న ఎన్నికల సామగ్రిని పరిశీలిస్తున్న ఆర్డీవో



పీలేరులో ఈవీఎంలను స్ట్రాంగ్ రూంకు తరలిస్తున్న రెవెన్యూ సిబ్బంది

మదనపల్లె టౌన్, ఏప్రిల్ 13: మదనపల్లె అసెంబ్లీ నియోజకవర్గంతో పాటు, పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఈవీఎంలు, వీవీ ప్యాట్‌లతో పాటు ఎన్నికల సామగ్రి అంతా మదనపల్లెకు చేరుకుంది. శుక్రవారం అర్ధరాత్రి స్థానిక జడ్పీ హైస్కూల్లో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్‌కు రాయచోటి నుంచి కంటైనర్‌లో అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించిన ఎన్నికల సామాగ్రి తీసుకొచ్చారు. అలాగే శనివారం పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించి ఎన్నికల సామగ్రిని రాయచోటి నుంచి ప్రత్యేక కంటైనర్‌లో పోలీసు బందోబస్తు మధ్య తీసుకొచ్చారు. ఈ సందర్భంగా రిటర్నింగ్ అధికారి, ఆర్డీవో హరిప్రసాద్ మాట్లాడుతూ నియోజకవర్గంలోని 259 పోలింగ్ కేంద్రాలకు గాను 315 చొప్పున ఈవీఎంలు, వీవీ ప్యాట్‌లు కంట్రోలింగ్ యూనిట్లు, బ్యాలెట్ యూనిట్లు తీసుకొచ్చామన్నారు. వాటిని గుర్తింపు పొందిన రాజకీయ పార్టీ నాయకుల సమక్షంలో స్ట్రాంగ్ రూమ్‌లో భద్రపరుస్తున్నామన్నారు. ఎన్నికలు నిర్వహించే మే 13వ తేదీకి ముందు రోజున తిరిగి స్ట్రాంగ్‌రూమ్‌లు తెరచి ఎన్నికల సిబ్బందికి ఈ సామగ్రి అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ప్రమీల, తహసీల్దార్ రమాదేవి, రాజకీయ పార్టీల నాయకులు రెడ్డి సాహెబ్, జింకా వెంకటాచలపతి, ఇంతియాజ్ తదితరులు పాల్గొన్నారు. 50 మందితో కూడి ఎస్ఎస్‌టీ పోలీసులు జడ్పీహైస్కూల్లోని స్ట్రాంగ్ రూమ్‌లకు భద్రత కల్పిస్తారని ఆర్డీవో తెలిపారు.

పీలేరులో: సార్వత్రిక ఎన్నికల ఏర్పాట్లు పీలేరులో వేగం పుంజుకున్నాయి. ఇందులో భాగంగా సార్వత్రిక ఎన్నికల కోసం ఈవీఎంలు జిల్లా కేంద్రం నుంచి పీలేరుకు చేరుకున్నాయి. తొలివిడతగా పీలేరు నియోజకవర్గానికి 337 ఈవీఎంలు, రాజంపేట పార్లమెంటు సెగ్మెంట్‌కు 337 ఈవీఎంలు శనివారం పీలేరుకు చేరుకున్నాయని, వాటిని సంజయ్ గాంధీ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూంలో భద్రపరిచినట్లు తహసీల్దారు మహబూబ్ బాషా తెలిపారు. పోస్టల్ బ్యాలెట్ దరఖాస్తులు తీసుకునేందుకు ఆదివారం చివరి రోజు కావడంతో పీలేరు మండలంలోని చాలా మంది ఉపాధ్యాయులు తహసీల్దారు కార్యాలయంలో ఏర్పా టు చేసిన హెల్ప్ డెస్క్‌లో దరఖాస్తులు తీసుకున్నా రు. ఈవీఎంల తరలింపు కార్యక్రమాన్ని జేసీ ఫర్మాన్ అహ్మద్ పరిశీలించారు.

నెలాఖరులోగా జనరల్ ఆస్పత్రి పనులు పూర్తిచేయాలి



ప్రభుత్వాస్పత్రి వద్ద పూర్తి కావస్తున్న పనులపై సూచనలిస్తున్న ఏపీఎంఎస్ఐడీసీ ఎస్ఈ కృష్ణారెడ్డి

మదనపల్లె టౌన్, ఏప్రిల్ 13: మదనపల్లె మెడికల్ కాలేజీకి అనుబంధంగా పట్టణంలో ప్రభుత్వాస్పత్రిలో నిర్మిస్తున్న అదనపు పడకల గదులు, మిగిలిన నిర్మాణాలను నెలాఖరులోగా పూర్తి చేయాలని ఏపీఎంఎస్ఐడీసీ ఎస్ఈ కృష్ణారెడ్డి ఆదేశించారు. శనివారం స్థానిక ప్రభుత్వాస్పత్రి వద్ద నిర్మిస్తున్న అదనపు పడకల గదులు, వాటర్ పైప్‌లైన్లు, మెట్ల నిర్మాణం, ర్యాంపులు, పడకల ఏర్పాటు తదితర పనులను ఆయన పరిశీలించి ఈనెలాఖరులోగా పూర్తి చేయాలని మెగా ఇంజినీరింగ్ సంస్థ సీజీఎం రాజేంద్రరెడ్డికి సూచించారు. దీంతో పాటు ఇంకా ఏవైనా అవసరాలు వుంటే నివేదికలు ఇవ్వాలని జనరల్ ఆస్పత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ ఎంఎస్ రాజును కోరారు. ఈ కార్యక్రమంలో మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ జమున, ఏపీఎంఎస్ఐడీసీ ఈఈ అరవిందదేవి, డీఈ కరీముల్లాఖాన్, ఫోరెన్సిక్ ప్రొఫెసర్ డాక్టర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

వడదెబ్బపై అవగాహన కల్పించండి

కలకడ, ఏప్రిల్ 13:వేసవిలో వడదెబ్బ భారీన పడకుండా ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించాలని డీఎంహెచ్‌వో కొండయ్య సిబ్బందిని ఆదేశించారు. శనివారం ఆయన మండలంలోని ఎర్రకోటపల్లె ప్రభుత్వ ఆసుపత్రిని తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి నెల హెచ్‌డీసీ సమావేశాన్ని జరిపి నిధులను నిబంధనల మేరకు ఖర్చు చేయాలన్నారు. ఆయుష్మాన్ భరత్ కార్యక్రమంలో భాగంగా ప్రజలకు అవసరమైన వైద్య పరీక్షలను చేసి మందులను పంపిణీ చేయాలన్నారు. అలాగే ప్రతి రోజు ఓపీ వివరాలు, మందుల నిల్వ వివరాలను యాప్ నమోదు చేయాలన్నారు. అనంతరం మందుల స్టాక్, రికార్డులను పరిశీలించారు. కార్యక్రమంలో డాక్టర్లు జవహర్‌బాబు, సిబ్బంది జయరామయ్య, భారతమ్మ, నవీన్‌కుమార్‌లు పాల్గొన్నారు.

వైసీపీ అరాచక పాలనను తరిమికొట్టాలి

మదనపల్లె టౌన్, ఏప్రిల్13: వైసీపీ ఐదేళ్ల అరాచక పాలనను తరిమికొట్టాలని మదనపల్లె టీడీపీ, జనసేన, బీజేపీ ఉమ్మడి అభ్యర్థి షాజహాన్‌బాషా పేర్కొన్నారు. శనివారం స్థానిక ఆయన నివాసం వద్ద విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ జే బ్రాండ్ మద్యంతో 35లక్షల మంది అనారోగ్యం పాలయ్యారన్నారు. రాష్ట్రం ప్రజలు మద్యం అనుకుని తాగుతున్నది యాసిడ్‌లాంటి ద్రావణమే అన్నారు. ఇటీవల మదనపల్లె మండలం బార్లపల్లె వద్ద జరిగిన రోడ్డుప్రమాదంలో ఐదుగురు చనిపోయారని, దీనికి కారణం జే బ్రాండ్ మద్యం తాగలేక ముగ్గురు కర్ణాటకకు వెళ్లి మద్యం తాగి వచ్చినందుకే అన్నారు. దీనికి ప్రభుత్వం ఒక కారణమన్నారు. కార్యక్రమంలో సంగం శ్రీనివాసులు, నాదెళ్ల శివన్న, ఎస్ఏ మస్తాన్, కృష్ణ, కత్తి లక్ష్మన్న, జీవీ నాయుడు, జేసీబీ ఈశ్వర్‌నాయుడు, మధు, వేణుగోపాల్, దుర్గాప్రసాద్, పాల్గొన్నారు.

బీసీలను ఆదుకోవడమే చంద్రబాబు ధ్యేయం

● పార్లమెంటరీ బీసీ సెల్ అధ్యక్షుడు సురేంద్రయాదవ్



బీసీ సదస్సులో సురేంద్రయాదవ్ తదితరులు

కురబలకోట, ఏప్రిల్ 13: బీసీలను అన్ని విధాలా ఆదుకోవడమే టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు ధ్యేయమని రాజంపేట పార్ల మెంటరీ బీసీ సెల్ అధ్యక్షు డు సురేంద్రయాదవ్ పేర్కొన్నారు. శనివారం మండలంలోని ముదివేడు క్రాస్, వనంరెడ్డిగారిపల్లె తదితర గ్రామాల్లో ఆయన పర్యటించి ఇంటింటా ప్రచారంతో పాటుగా జయహో బీసీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీలకు టీడీపీ అండగా ఉండటంతో పాటుగా శాశ్విత జీవనోపాధిని కల్పించనున్నట్లు పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా పని చేసి టీడీపీ గెలుపునకు పాటుపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ వైజీ సురేంద్ర, మాజీ ఎంపీపీ తిమ్మరాయుడు, రుద్రబాలకృష్ణ, చంద్ర, అశోక్, వెంకటరమణ, శ్రీనివాసులు, వెంకటశివ, రమణ, రెడ్డెప్ప, నారాయణరెడ్డి, గోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ గెలుపు కోసం కృషి చేయాలి



కోటకాడపల్లి జయహో బీసీ సదస్సులో పాల్గొన్న టీడీపీ జనసేన బీజేపీ నేతలు

పెద్దమండ్యం, ఏప్రిల్ 13: తంబళ్లపల్లి టీడీపీ గెలుపు కోసం టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పని చేయాలని టీడీపీ జిల్లా మాజీ ఉపాధ్యక్షుడు విశ్వనాథరెడ్డి, మండల మాజీ అధ్యక్షుడు ప్రసాద్ పిలుపు నిచ్చారు. తంబళ్లపల్లి టీడీపీ, జనసేన, బీజేపీ ఉమ్మడి అభ్యర్థి దాసరిపల్లి జయచంద్రారెడ్డి ఆదేశాల మేరకు పెద్దమండ్యం మండలం కోటకాడపల్లిలో శనివారం జయహో బీసీ సదస్సులో వారు మాట్లాడుతూ తంబళ్లపల్లిలో కూటమి జండా ఎగురవేయాలన్నారు. మండల టీడీపీ ఉపాధ్యక్షుడు నాగేశ్వరరెడ్డి, ప్రభాకరరెడ్డి, రామకృష్ణారెడ్డి, మధుకర, సాంబ, రామాంజులు నాయుడు, రామాంజులు, మోహనా, చలపతి, నాగూర్‌వలి, ఫారుక్, జానకి, సుదర్శన్ యాదవ్ టీడీపీ, జనసేన బీజేపీ మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

తెలుగు యువత ఉపాధ్యక్షుడిగా చంద్ర



తంబళ్లపల్లె, ఏప్రిల్ 13: తెలుగు యువత పార్లమెంటు ఉపాధ్యక్షుడిగా మండలంలోని రాగిమానుది న్నెపల్లెకు చెందిన డేరంగుల చంద్ర నియమితులయ్యారు. రాజంపేట పార్లమెంట్ అధ్యక్షుడు చమర్తి జగన్మోహనరాజు ఆదేశాలతో పార్లమెంటు తెలుగు యువత అధ్యక్షుడు నవీన్‌కుమార్‌రెడ్డి శనివారం ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు. చంద్ర గత పదకొండేళ్లుగా టీడీపీలో సీనియర్ బీసీ నాయకుడిగా ఉంటూ పార్టీ బలోపేతానికి విశేషంగా కృషిచేశారు. ఆయన సేవలను గుర్తించిన పార్టీ అధిష్టానం ఈ అవకాశం కల్పించింది. ఈ సందర్భంగా చంద్ర మాట్లాడుతూ.. తనకీ అవకాశం కల్పించిన కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి దాసరిపల్లె జయచంద్రారెడ్డికి, రాష్ట్ర అధ్యక్షుడు శ్రీరాం చినబాబుకు, నియోజకవర్గ పరిశీలకుడు సీడ్ మల్లికార్జుననాయుడుకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

రైతు సంక్షేమానికి పెద్దపీట

కలకడ, ఏప్రిల్ 13:కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వం రైతు సంక్షేమానికి పెద్దపీట వేసిందని నియోజకవర్గ బీజేపీ కన్వీనర్ పొత్తూరి శ్రీకాంత్ పేర్కొన్నారు. శనివారం ఆయన రాజంపేట పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి, టీడీపీ అభ్యర్థి నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి తర పున ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బాటవారిపల్లె పంచాయతీ కొత్తగాండ్లపల్లె, నీలప్పగారిపల్లె, పూచివారిపల్లెలో ఇంటింట కరపత్రాలను అందజేసి కూటమి పథకాలను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో నాయకులు శ్రీనివాసులు, రామాంజులు, గోపాల్ రెడ్డి, చెన్నమనాయుడు, రెడ్డిమునినాయుడు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీతోనే మతసామరస్యం సాధ్యం



సమావేశంలో మాట్లాడుతున్న ఎంఎన్ చంద్రశేఖర్‌రెడ్డి

బి. కొత్తకోట, ఏప్రిల్13: లౌకిక వాదాన్ని, మతసామరస్యాన్ని కాపాడేందుకు ప్రతి ఒక్కరూ ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీని ఆదరించి, గెలిపించాలని పార్టీ రాష్ట్ర కార్యదర్శి, ఆ పార్టీ తంబళ్లపల్లె నియోజకవర్గ అభ్యర్థి ఎంఎన్ చంద్రశేఖర్ రెడ్డి ప్రజలను కోరారు. శనివారం బి. కొత్తకోటలోని పార్టీ కార్యాలయంలో జరిగిన విలే ఖర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. విభజన హామీల అమలు, రాష్ట్రానికి ప్రత్యేక హోదా, పోలవరం నిర్మాణం, దేశవ్యాప్తంగా మహిళలకు ఉచితబస్సు ప్రయాణం, శాంతియుతమైన భారత నిర్మాణం కోసం కాంగ్రెస్ పార్టీని గెలిపించాలన్నారు. ఈ నెల 16న జరిగే ఏపీసీసీ అధ్యక్షురాలు షర్మిల పర్యటనను విజయవంతం చేయాలని కోరారు. కాంగ్రెస్ నాయకులు క్రిష్ణారెడ్డి, బావాజాన్, శ్రీకాంత్‌రెడ్డి, వాసు, రఘూఫ్, సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి మనోహర్‌రెడ్డి, బషీర్, రఘునాథ్ తదితరులు పాల్గొన్నారు.

నరసింహస్వామికి ప్రత్యేక పూజలు

గుర్రంకొండ, ఏప్రిల్ 13:గుర్రంకొండ మండలం తరిగొండలో కొలువైన లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శనివారం స్వామి వారికి అర్చకులు ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఉదయాన్నే ఆలయంలో అర్చన, పంచామృతాభిషేకం, విశేష పూజలను చేశారు. అనంతరం స్వామి వారిని ప్రత్యేకంగా అలంకరించి పూజలను చేశారు. స్వామి వారికి అభిషేకాలను చేయించడానికి అధిక సంఖ్యలో భక్తులు వచ్చారు. భక్తులకు తీర్థప్రసాదాలను అందజేశారు. కార్యక్రమంలో అర్చకులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

వైసీపీ పాలనలో బలిజలకు తీవ్ర అన్యాయం

●నేడు మదనపల్లెలో బలిజల ఆత్మీయ సమావేశం

● జనసేన నేత శ్రీరామ రామాంజనేయులు



మాట్లాడుతున్న కాపుసంఘం రాష్ట్ర కన్వీనర్ ఏసుదాసు, శ్రీరామ రామాంజనేయులు

మదనపల్లె, ఏప్రిల్ 13: నాటి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి నుంచి నేటి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి వరకూ బలిజ, కాపు, ఒంటరి, తెలగలకు అన్ని రంగాల్లోనూ అన్యాయం జరిగిందని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి, కాపు జేఏసీ రాష్ట్ర కన్వీనర్ వాసిరెడ్డి ఏసుదాసు పేర్కొన్నారు. స్థానిక బర్మావీధిలోని జనసేన పార్టీ కార్యాలయంలో శనివారం మీడియా సమావేశం లో ఏసుదాసు మాట్లాడుతూ అయిదేళ్ల వైసీపీ పాలనలో 24శాతం ఉన్న బలిజ, కాపు, తెలగ, ఒంటరి కులాలకు రాజకీయ ప్రాధాన్యం ఇవ్వలేదని, ఆరు జిల్లాలో ఒక్కరికీ కూడా అసెం బ్లీ టికెట్ ఇవ్వలేదని విమర్శించారు. ఈ సాధారణ, అసెంబ్లీ ఎన్నికల్లో ఎవరూ కూడా వైసీపీకి ఓటు వేయద్దని సూచించిన వాసిరెడ్డి ఏసుదాసు..టీడీపీ, జనసేన, బీజేపీ కూట మి అభ్యర్థులకు ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. జనసేన నియోజకవర్గ నేత, బలిజ సంఘం సీనియర్ నాయకుడు శ్రీరామ రామాంజనేయులు మాట్లాడుతూ స్థానిక సీఎస్ఐ కమ్యూనిటీ హాలులో ఆదివారం ఉదయం 10గంటలకు నిర్వహిస్తున్న బలిజల ఆత్మీయ సమావేశాన్ని జయప్రదం చేయాలని కోరారు. నియోజకవర్గంలోని మూడు పార్టీలకు చెందిన బలిజ సంఘాల నాయకులు, కార్యకర్తలు, పార్టీ అభిమానులు హాజరు కావాలని ఆయన కోరారు. అనంతరం బీజేపీ కిసాన్‌మోర్చా రాయలసీమ జోనల్ ఇన్ చార్జి ఓసూరి కిరణ్‌కుమార్, బలిజసంఘం నేతలు దారం హరిప్రసాద్, పూల నాగరాజ, నానబాల కుమార్, రామ్మూర్తి, తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ పాలనలోనే బీసీలకు సముచిత స్థానం



మాట్లాడుతున్న టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పర్వీన్‌తాజ్

పెద్దతిప్పసముద్రం/ బి.కొత్తకోట, ఏప్రిల్ 13: టీడీపీ ప్రభుత్వ పాలనలోనే బీసీలకు సముచిత స్థానం కల్పించారని ఈ ఎన్నికల్లో తిరిగి టీడీపీని ఆదరించి గెలిపించాలని పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పర్వీన్‌తాజ్ పేర్కొన్నారు. పీటీఎం మండలంలోని కుమ్మరవారిపల్లె సమీపంలోని విజయగణపతి కళ్యాణ మండపంలో జరిగిన జయహో బీసీ కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో టీడీపీ, బీజేపీ, జనసేన ఉమ్మడి ప్రభుత్వం అధికారంలోకి రాగానే బీసీలకు 50 సంవత్సరాలకే పెన్షన్ అమలు చేస్తామని, పెన్షన్ రూ 4వేలుకు పెంచుతామన్నారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు ఆనంద్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ చంద్రశేఖర్ (చిన్నా),బీసీ సంఘం మండల అధ్యక్షుడు ఓబులేసు, అంకిరెడ్డిప ల్లె రమేష్‌రెడ్డి, బీజేపీ మండల అధ్యక్షుడు కార్యం శంకర, చిన్నా, పాలగిరి రామాంజులు, టీడీపీ గ్రామ కమిటీ అధ్యక్షుడు కత్తి ఆదినారాయణ, భజంత్రీ రామచంద్ర, మురళి, కర్రీ, రెడ్డెప్ప, పాల్గొన్నారు. బీసీల సంక్షేమం కోసం ప్రతి ఒక్కరూ తెలుగుదేశం పార్టీకి ఓటు వేయాలని ఆపార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పర్వీన్‌తాజ్ కోరారు. శనివారం బి కొత్తకోట మండలంలోని నాయనబావి, బయప్పగారిపల్లి, శీలంవారిపల్లి పంచాయతీలలో మండల కన్వీనర్ నారాయణస్వామిరెడ్డి ఆధ్వర్యంలో జయహో బీసీ సదస్సులు నిర్వహించారు. కార్యక్రమంలో పరిశీలకులు తులసీధర్ నాయుడు, నాయకులు డి నారాయణ, కిట్టన్న, మొటుకుశివ, చిన్నిక్రిష్ణ, భాస్కర్‌రెడ్డి, గట్టురెడ్డెన్న , వెంకట్రమణారెడ్డి, చంద్రారెడ్డి, రంగారెడ్డి,రంగనాథయాదవ్, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

కూటమి అభ్యర్థుల విజయానికి మాదిగలు కృషి చేయాలి

పీలేరులో ఎంఆర్‌పీఎస్ నాయకుల పిలుపు



సమావేశంలో మాట్లాడుతున్న ఎంఆర్‌పీఎస్ నాయకులు

పీలేరు, ఏప్రిల్ 13: ఎన్నికల్లో టీడీపీ, జనసేన, బీజేపీ కూట మి అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని పీలేరు నియోజక వర్గంలోని మాదిగలకు ఎంఆర్‌పీ ఎస్ నాయకులు పిలుపునిచ్చారు. ఎన్‌డీఏ కూటమికి మద్దతు ఇస్తున్నట్లు తమ అధినేత మంద కృష్ణ మాదిగ పిలుపునిచ్చిన నేపథ్యంలో ఎంఆర్‌పీఎస్ నాయకులు శనివారం స్థానిక టీటీడీ కళ్యాణ మండపంలో పీలేరు నియోజకవర్గ స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఆర్‌పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి దుద్దు రామకృష్ణ మాదిగ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ లక్ష్యసాధన కోసం అవిశ్రాంత పోరాటం చేస్తున్న మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు తామంతా ఎన్‌డీఏ కూటమి అభ్యర్థుల విజయానికి కృషి చేయనున్నట్లు తెలిపారు. ప్రధా న మంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా, మాజీ ఉపరాష్ట్రపతి వెంక య్యనాయుడు చొరవ కారణంగా నేడో, రేపో సుప్రీంకోర్టులో వర్గీకరణకు అనుకూలంగా తీర్పు రానున్నట్లు తెలిపారు. ఎన్‌డీఏ కూటమిలో ఉన్న నారా చంద్రబాబు నాయుడు గతంలో ఎస్సీ వర్గీకరణ చేపట్టారని, సాంకేతిక కారణాల వల్ల అది నిలిచిపోయినా భవి ష్యత్తులోనూ వర్గీకరణకు తాను అను కూలమని ఆయన ప్రకటించిన విషయాన్ని రాష్ట్రంలోని మాదిగలు గుర్తించాలన్నారు. అం దుకోసం పీలేరు నియోజకవర్గంలో టీడీపీ అభ్యర్థి అయిన నల్లారి కిశోర్ కుమార్‌రెడ్డి, రాజంపేట బీజేపీ ఎంపీ అభ్యర్థి అయిన నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి గెలుపును తమ బాధ్యతగా భావించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ఎంఆర్‌పీఎస్ రాష్ట్ర కార్యదర్శి దుమ్ము చిన్నమాదిగ, అన్నమయ్య జిల్లా అధ్యక్షులు రవీంద్ర మాదిగ, శ్రీని వాసులు, గండికోట వెంకటేశ్, సంధిపాకుల ఎర్రయ్య, ముల్లంగి రెడ్డప్ప, అమరాల వెంకటరమణ, గండికోట హుస్సేనయ్య, రవీశ్వర, బాలకృష్ణ, చరణ్ కుమార్, నాగరాజ, రాజేశ్, రాజశేఖర్, కళ్యాణ్ కుమార్, అజయ్ పాల్గొన్నారు.

16న బి.కొత్తకోటలో వైయస్ షర్మిల పర్యటన

బి.కొత్తకోట, ఏప్రిల్ 13: రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైయస్ షర్మిల ఈనెల 16న అన్నమయ్య జిల్లాలో పర్యటించనున్నారు. పార్టీ ప్రచారంలో భాగంగా గత ఐదు రోజుల నుంచి రాష్ట్రంలో పర్యటిస్తూ వైసీపీ, సీఎం జగన్‌పై తీవ్ర విమర్శలతో ముచ్చెమటలు పట్టిస్తున్న సంగతి తెలిసిందే. షర్మిల ఈనెల 16న ఉదయం 10.30 గంటలకు పీలేరులో రోడ్‌షోతో పాటు పార్టీ క్యాడర్‌తో సమావేశం నిర్వహించనున్నారు. అదేరోజు సాయంత్రం 4.30 గంటలకు మదనపల్లె అభ్యర్థి మల్లెల పవన్‌కుమార్‌రెడ్డితో కలిసి రోడ్‌షోలో పాల్గొంటారు. అనంతరం సాయంత్రం 6.00 గంటలకు బి.కొత్తకోట జ్యోతిసర్కిల్‌లో రోడ్‌షోలో తంబళ్లపల్లె అభ్యర్థి ఎంఎన్ చంద్రశేఖర్‌రెడ్డి గెలుపుకోసం ప్రచారం చేస్తారు. పీసీసీ పగ్గాలు చేపట్టిన తర్వాత మొదటిసారి వస్తుండటంతో ఆమె సభలపై ఆసక్తి నెలకొంది.

వాయల్పాడు పౌరుషం పెద్దిరెడ్డికి తాకట్టు

● పీలేరు ఎమ్మెల్యే చింతల పనితీరుపై టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి అభ్యర్థి కిశోర్‌కుమార్ రెడ్డి ధ్వజం



పీలేరు ఆత్మీయ సమావేశంలో మాట్లాడుతున్న కిశోర్‌కుమార్ రెడ్డి

కలికిరి, ఏప్రిల్ 13: ఒకప్పటి నియోజకవర్గ కేంద్రం వాయల్పా డుకున్న పౌరుషాన్ని అదే మండలానికి చెందిన పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి మంత్రి పెద్దిరెడ్డి కుటుంబానికి తాకట్టు పెట్టారని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, పీలేరు టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి నల్లారి కిశోర్‌కుమార్ రెడ్డి తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. కలికిరిలో శనివారం జరిగిన ఆరు మండలాల టీడీపీ, జనసేన, బీజేపీ శ్రేణుల ఆత్మీయ సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేవలం డబ్బు సంపాదన కోసమే మంత్రి కుటుంబం ముందు పీలేరు ఎమ్మెల్యే మోకరిల్లారని, ఇది కేవలం తాను చేస్తున్న ఆరోపణ ఏమాత్రం కాదని, నియోజకవర్గం నాలుగు వైపుల నుంచి చెప్ప తున్నది ఇదేనని ఆయన విమర్శించారు. పదేళ్లుగా ఎమ్మెల్యేగా వుంటూ నియోజకవర్గాన్ని పాతికేళ్ల వెనక్కు నడిపించారన్నారు. ఒక్క అభివృద్ధి కార్యక్రమమైనా చేయకుండా కేవలం సంపాదన కోసమే రాజకీయం చేస్తున్నట్లు వ్యవహరించారని ఎద్దేవా చేశారు. దౌర్జన్యాలు, దోపిడీలు, దందాలతో నియోజకవర్గాన్ని సమూలంగా నాశనం చేశారని ఆరోపించారు. బినామీ పేర్లతో చేసిన వాటికి మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు. రాష్ట్రం భవిషత్తు కోసమే తప్పని పరిస్థితుల్లో పొత్తుకు వెళ్లాల్సి వచ్చిందని స్పష్టం చేశారు. జరగబోయే ప్రతి అభివృద్ధికి, కార్యకర్తల అభీష్టా లను పాటించడానికి తనదే పూచీ అని హామీ ఇచ్చారు. బూత్ స్థాయిలో మెజారిటీ సాధించిన వారికే గుర్తింపు, గౌరవం ఉంటుందన్న విషయం గుర్తుంచుకోవాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. ఈ నెల 18న (గురువారం) నామినేషన్ వేస్తున్న సందర్భంగా సాయంత్రం 4 గంటలకు కోటపల్లె క్రాస్ నుంచి ర్యాలీ ఉంటుందని, ఇందుకు నియోజకవర్గ వ్యాప్తంగా అనుయాయులు తరలి రావాలని ఆయన కోరారు.

మాకెప్పుడూ కక్ష సాధింపు లేదు

తమ కుటుంబానికి కక్ష సాధించే ముద్ర ఎప్పుడూ లేదని, ఎవరి పైనా తా ము ప్రతీకార చర్యలకు పాల్పడిన సందర్భం లేదని టీడీపీ యువ నాయకు డు నల్లారి అమరనాథ రెడ్డి చెప్పారు. అయితే ఈ నాలుగైదేళ్లలో టీడీపీ కార్యకర్తలపై పెట్టిన అక్రమ కేసులు, జరిపిన దాడులు, దౌర్జన్యాలను గుర్తు చేసుకుని తాము కూడా పునరాలోచన చేసుకోవలసి ఉంటుందన్నారు. తమ పైన కూడా మొదటిసారి రాజకీయ ప్రేరిత కేసులు పెట్టించారని వివరిం చారు. అమరనాథ రెడ్డి ప్రసంగానికి పార్టీల శ్రేణుల నుంచి విశేష స్పందన లభించింది. ఈ కార్యక్రమంలో టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు బెజవాడ దినేష్, పులి నరేంద్ర రెడ్డి, పొత్తూరు శ్రీకాంత్, టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి మద్దిపట్ల సూర్యప్రకాష్, సమాచార హక్కు చట్టం మాజీ కమిషనరు ఇంతియాజ్ అహ్మద్‌లు, రెడ్డిబాషా తదితరులు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు అమరనాథ రెడ్డి, నల్లారి నిఖిలేష్ రెడ్డి, ప్రతాప్‌కుమార్ రెడ్డి, రఘురామి రెడ్డి, బీజేపీ జాతీయ కౌన్సిల్ సభ్యుడు చంద్రశేఖర్ రెడ్డి, దగ్గుబాటి వెంకటేశ్వర రావు, రవిప్రకాష్, శ్రీకాంత్ రెడ్డి, జగదీష్, మల్లికార్జున రెడ్డి, నిజాముద్దీన్, గీతాంజలి, ప్రభాకర్‌నాయుడు, నల్లారి చంద్రకుమార్ రెడ్డి, నల్లారి లక్ష్మీకర్ రెడ్డి, నల్లారి ఆనంద రెడ్డి తదితరులు పాల్గొన్నారు.